నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం 1, జూన్ 2023 | 16 పేజీలు


## కులవృత్తుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి: మంత్రి జగదీష్‌రెడ్డి



ప్రభాతవార్త, సూర్యాపేట : కులవృత్తులకు లక్ష రూపాయలు సాయం ప్రభుత్వం అందజేస్తామని ప్రకటించడం చారిత్రాత్మకమని, కులవృత్తుల సంక్షేమానికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు.

2 లో..

# పరిహారం .. ఇంకెప్పుడు ఇస్తారో ...?

### అన్నదాతలను తప్పని ఎదురుచూపులు

గుండాల, ప్రభాతవార్త : ప్రకృతి కన్నెర్ర చేయడంతో కర్షక లోకం కన్నీళ్ళ పర్వతమై బోరున విలపిస్తున్న అన్నదాతలకు కొండంత మనోధైర్యం నింపేలా ప్రభుత్వం ముందుకు కదిలింది. మార్చి నెలలో కురిసిన అకాల వర్షాలతో నష్టపోయిన అన్నదాతల కడగండ్లు తుడిచేందుకు ఎకరాకు రూ.10వేలు చొప్పున పంట నష్టపరిహారం చెల్లించేలా రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటన చేసి రెండు మాసాలు గడిచిపోతున్న యాదాద్రి భువనగిరి జిల్లాలో పంటలు కోల్పోయి రోడ్డున పడ్డ కుటుంబాలు పంట నష్టం పరిహారం అందక నిత్యం బ్యాంకుల చుట్టూ ప్రదక్షణ చేస్తూనే ఉన్నారు.ఇంతటి సమస్యల సుడిగుండంలో కొట్టుమిట్టాడుతున్న బక్క చిక్కిన బక్క రైతులను ఆదుకోవడానికి ప్రకటించిన కార్యాచరణను తక్షణమే అమలు చేస్తూ రైతుల ఖాతాలో పంట నష్టం పరిహారం జమ చేయాల్సిన అధికారులు సైతం నిర్లక్ష్యం చూపుతున్నారని రైతు కుటుంబాలు దుమ్మెత్తి

2లో...



### నేడు జూనియర్ కళాశాలలు

# పున:ప్రారంభం

**కొనసాగుతున్న అడ్మిషన్ల ప్రక్రియ**
**నేటి నుండి ప్రచారం ప్రారంభించనున్న ప్రభుత్వ అధ్యాపకులు**



ప్రభాతవార్త, సూర్యాపేట : వేసవి సెలవుల అనంతరం 2023 - 24 విద్యా సంవత్సరం నేటి నుండి ప్రారంభం కానుంది. జూనియర్ కళాశాలలు నేడు పున:ప్రారంభం కానున్నాయి. ప్రభుత్వ, ప్రైవేట్, కార్పోరేట్, జూనియర్ కళాశాలల్లో మే 15 నుండి ఇంటర్మీడియెట్ ప్రథమ సంవత్సరం అడ్మిషన్లు ప్రారంభమయ్యాయి. ప్రైవేట్ కళాశాలల యాజమాన్యం ప్రచారంలో ముందుండి విద్యార్థులను చేర్పించగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలు అడ్మిషన్ల విషయంలో కొంత మేరకు వెనుకబడ్డాయి. నేడు జూనియర్ కళాశాలలు పున:ప్రారంభం కానున్నందున ప్రచారం చేసేందుకు ప్రభుత్వ లెక్చరర్లు సమాయాత్తం అవుతున్నారు. 10వ తరగతి వార్షిక పరీక్షలు పూర్తి అవగానే ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు కరపత్రాలు, ఫ్లెక్సీలతో ప్రచారం చేపట్టి విద్యార్థుల వివరాలను తీసుకుని ఇళ్లకు వెళ్లి తమ కళాశాలల్లో చేర్పించుకున్నారు. తరగతుల నిర్వహణకు సిద్ధమవు తున్నారు. వేసవి సెలవులు కావడంతో ప్రభుత్వ లెక్చరర్లు మాత్రం ప్రచారం అంతగా

2లో...







# పరిహారం .. ఇంకెప్పుడు ఇస్తారో ...?

మొదటి పేజీ తరువాయి



పోస్తున్నాయి. చేతికందొచ్చిన పంటలు చేయి జారిపోయి పుట్టెడు కష్టాల్లో ఉన్న కర్షక లోకానికి ప్రభుత్వం ప్రకటించిన పంట నష్టపరిహారం కొంత ఉపశమనం కలుగుతుందని భావించిన సకాలంలో ప్రభుత్వం అందించే పరిహారం అందక అన్నదాతల ఆశలు అడియాశలుగానే మిగిలిపోతున్నాయి. పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అందించే నష్టపరిహారం పరిహాసంగానే మారింది. నష్టం కొండంత జరిగితే .. గోరంత మాత్రమే జరిగినట్టు సర్వేలో తేల్చారు. పంటలు నష్టం పోయిన రైతులకు ఎకరాకు రూ.10వేలు చొప్పున పరిహారం చెల్లించాలని సీఎం హామీ ఇచ్చి 64 రోజులు గడిచిపోతున్నా నేటికి ఏ ఒక్క రైతు ఖాతాల్లో చిల్లిగవ్వ జమ చేసిన దాఖలాలు కనిపించడం లేదు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 19వేల ఎకరాల్లో వరి, 800ల ఎకరాల్లో మామిడి పంటలు దెబ్బతిన్నట్లు సంబంధిత అధికారులు ప్రాథమిక అంచనా వేశారు. కానీ క్షేత్రస్థాయిలో నిర్వహించడం సర్వే కేవలం 6470 మంది రైతులకు చెందిన 7476.01 ఎకరాలల్లోనే పంట నష్టం జరిగినట్టు నిర్ధారించారు. గుండాల మండలంలోని తుర్కలషాపురం, బండకొత్తపల్లి, వస్తాకొండూర్, వరిపంటలు, పూర్తిగా దెబ్బతిన్నాయని సంబంధిత అధికారులు నివేదికలను పంపించారు. మార్చి నెలలో కురిసిన అకాల వర్షం, ఈదురుగాలులకు ఉమ్మడి జిల్లా కేంద్రంగా కేవలం 13,182 ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నట్లు నిర్ధారించారు. ఇందుకు గాను 6470 మంది రైతులకు చెందిన 7476.01 ఎకరాల్లో పంటలు దెబ్బతిందని, అందుకు గాను ప్రభుత్వం రూ.7,47,60,250లను మంజూరు చేసింది. ఇందులో గుండాల మండలంలో 2225 మంది రైతులకు 2525 ఎకరాల్లో పంటలు నష్టపోయినట్టు నిర్ధారించడంతో అందుకు గాని ప్రభుత్వం నుండి రూ.2,52,50,750లను మంజూరైనట్లు తెలిపింది. అయితే పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.10వేలు ఇచ్చి ఆదుకుంటామని మార్చి 23న సీఎం కేసిఆర్ హామీ ఇవ్వడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించిన వాస్తవంగా ఏ రైతు ఎన్ని ఎకరాల్లో పంటలు నష్టపోతే అన్ని ఎకరాలల్లోని పంటలకు నష్టపరిహారం అందేలా ఏ మేరకు మార్గదర్శకాలు రూపొందిస్తారో వేచి చూడాల్సిందే.

# నేడు జూనియర్ కళాశాలలు పునఃప్రారంభం

మొదటి పేజీ తరువాయి

నిర్వహించలేదు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో నిర్వహిస్తున్న కోర్సులు గత విద్యా సంవత్సరం అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థుల వివరాలను కరపత్రాలు, ఫ్లెక్సీల్లో ముద్రించి నేటి నుండి ప్రభుత్వ లెక్చరర్లు ప్రచారం ప్రారంభించనున్నారు. సూర్యాపేట జిల్లాలో ఏడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఉన్నాయి. 9 మోడల్ స్కూల్స్, ఐదు కస్తూరిబా గాంధీ విద్యాలయాలు, సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలు నాలుగు, ట్రైబల్ వెల్ఫేర్ రెండు, బిసి వెల్ఫేర్ నాలుగు, మైనార్టీ వెల్ఫేర్ గురుకుల కళాశాలలు నాలుగు ఉన్నాయి. ప్రైవేట్ జూనియర్ కళాశాలలు 32 ఉన్నాయి. ఆయా కళాశాలల్లో రెగ్యులర్ కోర్సులతో పాటు వృత్తి విద్యా కోర్సులు కూడా నిర్వహిస్తున్నారు. వృత్తి విద్యా కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కలుగుతున్నందున విద్యార్థులు సదరు కోరు ్సల్లో చేరేందుకు ఆసక్తి చూపుతున్నారు. లెక్చరర్లు కూడా వృత్తి విద్యా కోర్సుల ప్రయోజనాలు విద్యార్థులకు తెలియజేస్తూ వారిని చైతన్యపరుస్తున్నారు. ప్రతి సంవత్సరం రెగ్యులర్ కోర్సులతో పాటు వృత్తి విద్యా కోర్సుల వార్షిక ఫలితాలు కూడా ఆశాజనకంగా ఉంటున్నాయి. ముఖ్యంగా ప్రభుత్వ కళాశాలల్లో, మోడల్ స్కూల్స్‌లో ఎక్కువగా వృత్తి విద్యా కోర్సులు నిర్వహిస్తున్నారు. ప్రత్యేక లెక్చరర్లతో విద్యాభోదన చేయిస్తున్నారు. ఖాళీలు ఉన్న చోట అతిధి అధ్యాపకులను నియమించి విద్యార్థులు నష్టపోకుండా విద్యాభోదన చేయిస్తున్నారు. ప్రైవేట్, కెజిబివి, మోడల్ స్కూల్స్, వెల్ఫేర్ గురుకుల కళాశాలల్లో చేరే విద్యార్థుల సంఖ్య మంచిగానే ఉంది. హాస్టల్ సౌకర్యం ఉండడంతో వాటిల్లో చేరేందుకు విద్యార్థులు ఆసక్తి చూపుతున్నారు. ఎటు తిరిగి ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చేరే విద్యార్థుల సంఖ్య తగ్గుతుంది. ఈ క్రమంలోనే లెక్చరర్లు గత మూడు, నాలుగు సంవత్సరాలుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. 10వ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థుల ఇళ్లకు వెళ్లి కరపత్రాలు అందజేసి తల్లిదండ్రులకు, వారి పిల్లలకు నచ్చజెప్పి కళాశాలల్లో చేర్పించేందుకు ప్రయత్నం చేస్తున్నారు. అయినప్పటికీ పూర్తి స్థాయిలో విద్యార్థులు చేరడం లేదు. మే 15న ఇంటర్మీడియెట్ ప్రథమ సంవత్సరంలో అడ్మిషన్లు ప్రారంభం కాగా ఇప్పటి వరకు జిల్లాలోని ఏడు ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 100 అడ్మిషన్లు అయినట్లు జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి జానపాటి కృష్ణయ్య తెలిపారు. జూన్ మాసంలో కూడా అడ్మిషన్ల ప్రక్రియ కొనసాగుతుందని, ఈ మేరకు ప్రభుత్వ కళాశాలల్లో లెక్చరర్లు విద్యార్థుల సంఖ్య పెంపుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు ఆయన పేర్కొన్నారు. గత విద్యా సంవత్సరం ఇంటర్మీడియెట్‌లో జిల్లా స్థాయిలో 59 శాతం ఫలితాలు సాధించగా ఈ ఏడాది ఫలితాల మెరుగుకు ఇప్పటి నుండే లెక్చరర్లు కృషి చేయాలని డీఐఈవో కోరారు. నాణ్యమైన విద్య అందించి విద్యార్థుల సంఖ్య పెంచి మెరుగైన ఫలితాల సాధనకు తోడ్పడాలన్నారు. ఇదిలా ఉండగా విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు కూడా ఉచితంగా అందజేస్తున్నారు. కొన్ని పాఠ్య పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి. మిగిలిన పుస్తకాలు కూడా వారం రోజుల్లో రానున్నట్లు అధికారులు పేర్కొన్నారు. సైన్స్ విద్యార్థులకు ప్రభుత్వ కళాశాలల్లో సబ్జెక్టు ఎక్స్‌పర్ట్స్‌తో ఎంసెట్‌లో శిక్షణ కూడా ఇస్తున్నారు. జనరల్ నాలెడ్జ్ తరగతుల నిర్వహణతో పాటు ఎంసెట్‌లో శిక్షణ ఇచ్చి ఇంజనీరింగ్, మెడిసిన్ సీట్లు సాధించేలా చర్యలు తీసుకుంటున్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో కూడా హాస్టల్ సౌకర్యం ఉంటే బాగుంటుందని విద్యార్థులు, తల్లిదండ్రులు అభిప్రాయపడుతున్నారు. మోడల్ స్కూల్స్, గురుకులాల మాదిరిగా హాస్టల్ సౌకర్యం కల్పిస్తే విద్యార్థుల సంఖ్య పెరుగుతుందని ప్రచారం చేయాల్సిన అవసరం ఉండదని పలువురు ప్రభుత్వ లెక్చరర్లు అ ంటున్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు లెక్చరర్ల సర్వీస్ ప్రభుత్వం క్రమబద్ధీకరించింది. ఈ నేపథ్యంలో కళాశాలలను మరింత బలోపేతం చేయాల్సిన భాద్యత వారిపై ఉంది. ప్రస్తుత, పరిస్థితుల్లో ప్రభుత్వ కళాశాలలు, మనుగడ సాధించాలంటే విద్యార్థుల సంఖ్య పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉంది. జూన్ 12 నుండి 19 వరకు అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ మేరకు ఇంటర్మీడియెట్ బోర్డు అధికారులు షెడ్యూల్ ప్రకటించారు. ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు ప్రథమ సంవత్సరం, మధ్యాహ్నం 2:30 గంటల నుండి 5:30 గంటల వరకు ద్వితీయ సంవత్సరం పరీక్షలు జరగనున్నాయి. ఫెయిలైన విద్యార్థులు పరీక్ష ఫీజులు చెల్లించి సప్లిమెంటరీ పరీక్షలు రాసేందుకు సిద్ధమవుతున్నారన్నారు.

## నేరస్తులకు అండగా ఎమ్మెల్యే రవీంద్రకుమార్

### బాధితురాలు ఆరెకంటి లక్ష్మిదేవి ఆరోపణ



**చింతపల్లి, 31మే, ప్రభాతవార్త:** చింతపల్లి మండలం వింమూరు గ్రామానికి చెందిన ఆరెకంటి లక్ష్మిదేవి చింతపల్లి చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి బుధవారం వినతి పత్రం అందజేసి మాట్లాడుతూ తన భర్త అయిన ఆరెకంటి రామకృష్ణ రోడ్డు ప్రమాదంలో మరణిండని, తనకు కూతురు, కుమారుడు ఉన్నారని తెలిపారు. కాగా తన మామ సీనియర్ సిపిఐ నాయకులు ఆరెకంటి మైసయ్య మరణించిన నాటినుండి తన అత్త, ఆడపడుచు, మరిది వేధింపులకు గురి చేస్తున్నారని, తనకు రావలసిన ఆస్తిని ఇవ్వకుండా తన మరిది రిపోర్టనని బెదిరిస్తూ ఉన్నాడని ఆరోపించారు. అంతేకాకుండా అతని అనుచరులు ఎమ్మెల్యే రవీంద్రకుమార్‌తో చేతులు కలిపి పోలీసులతో కొట్టించి భయభ్రాంతులకు గురిచేస్తున్నారని అన్నారు. అదేవిదంగా తన పరువు మర్యాదలకు భంగం కలిగిస్తూ అసభ్యకరంగా దూషిస్తున్నారని ఈ విషయంపై చింతపల్లి పోలీస్ స్టేషన్‌లో అనేకమార్లు ఫిర్యాదు చేసినా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోకుండా స్థానిక ఎమ్మెల్యే అడ్డుపడుతున్నాడని ఆరెకంటి లక్ష్మిదేవి ఆరోపించారు. ఒక ఎమ్మెల్యే నేరస్తులకు సహకరించడం ఎంతవరకు సమంజసం అని ఆమె ప్రశ్నించారు. ఈ విషయం సిఎం, శాసన సభా స్పీకర్, ఉన్నతాధికారుల దృష్టికితీసుకెళతానని అన్నారు. తనను వేధిస్తున్నవారిని ఎమ్మెల్యే ప్రోత్సహిస్తున్నారని అన్నారు.

## కులవృత్తుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి: మంత్రి జగదీష్‌రెడ్డి



**ప్రభాతవార్త, సూర్యాపేట :** కులవృత్తులకు లక్ష రూపాయలు సాయం ప్రభుత్వం అందజేస్తామని ప్రకటించడం చారిత్రాత్మకమని, కులవృత్తుల సంక్షేమానికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో జిల్లా మేదర సంఘం ప్రతినిధులు మంత్రిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. పట్టు శాలువాలతో ఆయనను ఘణంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి జగదీష్‌రెడ్డి మాట్లాడుతూ కెసిఆర్ ఇచ్చిన ప్రోత్సాహాన్ని సద్వినియోగం చేసుకోవాలని మేదరుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. వృత్తి కులాలన్నింటికి లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందించడం చారిత్రాత్మక నిర్ణయమని సర్వత్రా హర్షం వ్యక్తమవుతుందన్నారు. వృత్తుల వికాసానికి, వృత్తిదారుల అభ్యున్నతికి ఈ పథకం ఎంతగానో దోహదపడుతుందన్నారు. అచేతనంగా మారిన కులవృత్తులకు ఆర్థిక సహాయం జీవం పోస్తుందన్నారు. ఈ ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌కు దక్కుతుందన్నారు. మేదర కులస్తులు వృత్తిలో నైపుణ్యం పెంపొందించుకుని ఆర్థికంగా వృద్ధి చెందాలన్నారు. ఇప్పటికే మేదరులకు వెదురుతో గృహాలంకరణ వస్తువుల తయారీపై ప్రభుత్వం ప్రత్యేక శిక్షణ ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై. వెంకటేశ్వర్లు, మేదర సంఘం ప్రతినిధులు యాదగిరి, మల్లయ్య, తిరుపతయ్య, వెంకన్న, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ దీపాల కాంతిలో మంత్రి క్యాంపు కార్యాలయం



**ప్రభాతవార్త, సూర్యాపేట :** తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలో రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్ రెడ్డి క్యాంపు కార్యాలయం విద్యుత్ దీపాలతో అలంకరించారు. జూన్ 2 నుండి 21 రోజుల పాటు ఉత్సవాలు నిర్వహిస్తున్న నేపథ్యంలో క్యాంపు కార్యాలయానికి ప్రజలు వివిధ పనుల నిమత్తం వచ్చి వెళ్తుంటారు. ప్రభుత్వం కూడా క్యాంపు కార్యాలయాలను, ప్రభుత్వ కార్యాలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించాలని ఆదేశించిన సంగతి తెలిసిందే. పండుగ వాతావరణంలో ఉత్సవాలను నిర్వహిస్తున్న నేపథ్యంలో క్యాంపు కార్యాల యానికి పండుగ శోభ సంతరించుకుంది. చూసేవారిని ఎంతగానో ఆకర్షిస్తుంది.

## ఫన్నీబాయి మృతి బాధాకరం



**కొండమల్లేపల్లి, మే 31 ప్రభాతవార్త :** కొండమల్లేపల్లి మండలం చిన్నఅడిశర్లపల్లి గ్రామ పంచాయితీ పరిధిలో బుడ్డోని తండాకు చెందిన మాజీ ఎంపిటిసి ముడావత్ పాండునాయక్ మాతృమూర్తి ముడావత్ ఫన్నీబాయి మృతి బాధాకరమని దేవరకొండ శాసనసభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. బుధవారం ఫన్నీబాయి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన వెంట ఎంపిపి వంగాల ప్రతాపరెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కుంభం శ్రీనివాస్‌గౌడ్, జడ్‌పిటిసి సలహాదారుడు పసునూరి యుగేందర్ రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రమావత్ దస్రూనాయక్, మాజీ ఎంపిపి మేకల శ్రీనివాస్‌యాదవ్, రావుల సత్యనారాయణ, రమావత్ తులసీరామ్, వస్కుల కృష్ణ, సిద్ధు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ నిర్మాణ పనుల పరిశీలన

ప్రభాతవార్త, సూర్యాపేట



ముమ్మరంగా సాగుతున్న సమీకృత కలెక్టరేట్ భవన నిర్మాణ పనులను బుధవారం జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పట్టణంలోని కుడకుడ ప్రాంతంలో నిర్మిస్తున్న పనులను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడారు. పనులు యుద్ధప్రాతిపదికపై పూర్తిగావించి ప్రారంభానికి సిద్ధం చేయాలని ఆదేశించారు. శరవేగంగా పనులు సాగేందుకు మెటీరియల్, కూలీలను పెంచాలని సూచించారు. ఆయన వెంట ఆర్అండ్‌బి ఈఈ యాకూబ్, డీఈ పవన్‌కుమార్, ఏఈ యుగంధర్ తదితరులు ఉన్నారు.

## నేడు సన్నాహక సమావేశం

నడిగూడెం, మే 31 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల నిర్వహణలో భాగంగా నేడు ఉదయం 10 గంటలకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి సన్నాహక సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో యర్రయ్య తెలిపారు. ప్రజాప్రతినిధులు, రైతు సంఘాల సభ్యులు, మండల స్థాయి అధికారులంతా సమావేశానికి తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు. ఈ నెల 2 నుండి నిర్వహించే దశాబ్ది ఉత్సవాల నిర్వహణ విజయవంతంపై చర్చించే నిమిత్తం సమావేశం ఏర్పాటు చేసినందున హాజరు కావాలని కోరారు. ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు అధ్యక్షతన సమావేశం జరుగుతుందన్నారు.

## చిత్తశుద్ధితో పనిచేస్తే గుర్తింపు

నడిగూడెం, మే 31 ప్రభాతవార్త



వృత్తి పట్ల నిబద్ధత, అంకితభావం, చిత్తశుద్ధితో పనిచేస్తే అందరి మన్ననలు పొందవచ్చని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం. సోమయ్య అన్నారు. కళాశాలలో ఆఫీస్ సబార్డినేట్‌గా పనిచేసి పదవీ విరమణ పొందిన వంగాల జనార్ధనాచారిని బుధవారం కళాశాలలో ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనార్ధనాచారి సేవలు అభినందనీయమన్నారు. సర్వీస్ కాలంలో సహకరించిన వారందరికీ జనార్ధనాచారి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్లు పిచ్చిరెడ్డి, శ్రీధర్, కృష్ణ, మహేష్, ఈశ్వర్, వెంకన్న, రాజు, నాగరాజు, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, ఉపేందర్, శాంతయ్య, ఉప్పలయ్య, రామయ్య, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నాయకుల సంతాపం

నడిగూడెం, మే 31 ప్రభాతవార్త

కోదాడ పట్టణ శాఖ బిజెపి అధ్యక్షుడు నకిరేకంటి జగన్‌మోహన్‌రావు మృతి పట్ల మండల బిజెపి ప్రధాన కార్యదర్శి మేకల నాగరాజు సంతాపం ప్రకటించారు. ఆయన మృతి తీరని లోటన్నారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. పట్టణంలో పార్టీ అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారన్నారు. అంచెలంచెలుగా రాజకీయంగా ఎదుగుతున్న జగన్‌మోహన్‌రావు మృతి తీరనిలోటన్నారు.

## నాయకుల సంతాపం

నడిగూడెం, మే 31 ప్రభాతవార్త

మండల కేంద్రానికి చెందిన జూలూరు దిలీప్‌కుమార్ వడదెబ్బకు గురై మృతి చెందడంతో నాయకులు సంతాపం తెలిపారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. సర్పంచ్ గడ్డం నాగలక్ష్మి మల్లేష్ యాదవ్, డివైఎఫ్ఐ నాయకులు కాసాని కిషోర్, సీపీఎం నాయకులు బెల్లంకొండ సత్యనారాయణ, కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి ఏపూరి సుధీర్, నాయకులు శ్రీనివాస్, వీరాంజనేయులు, సుధాకర్, కాసాని వెంకన్న, సుధాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, సీతారాంరెడ్డి, గుర్లపల్లి నాగేశ్వరరావు, లతీఫ్‌బాబు తదితరులు దిలీప్ కుమార్ మృతి పట్ల సంతాపం ప్రకటించారు. వడదెబ్బకు గురై మృతి చెందినందున ప్రభుత్వం ఆర్థిక సహాయం అందజేసి ఆదుకోవాలన్నారు.

# దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

కోదాడ రూరల్, మే 31 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలను నియోజకవర్గంలో వైభవంగా నిర్వహించాలని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ పిలుపు నిచ్చారు. బుధవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో దశాబ్ది ఉత్సవాల నిర్వహణపై ప్రజా ప్రతినిధులు, నాయకులతో నియోజకవర్గ స్థాయి సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల పల్లెల్లో అభివృద్ధి జాతర కొనసాగుతుందన్నారు. అభివృద్ధిలో భాగస్వామ్యమై ఫలాలు అందుకున్న వారు ఈ ఉత్సవాల్లో పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు. ఏడు దశాబ్దాల కల సాకారమైన వేళ యావత్ తెలంగాణ సమాజం సంబరంగా రాష్ట్ర అవతరణ సంబరాలు జరుపుకునేందుకు సన్నద్ధమవుతున్నారన్నారు. తలసరి విద్యుత్ వినియోగంలో యావత్ భారతదేశంలో తెలంగాణ నెంబర్ వన్‌గా నిలిచిందన్నారు. అందుకు ముఖ్యమంత్రి కెసిఆర్ దార్శనికతనే కారణమన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పైడిమర్రి



సత్యబాబు, అల్తాఫ్ హుస్సేన్, మున్సిపల్ వైస్ చైర్మన్ వెంపటి పద్మ మధు సూదన్, ఎంపిపిలు చుండూరు వెంకటేశ్వర్లు, యాతాకుల జ్యోతి మధుబాబు, బిందు నరేందర్‌రెడ్డి, జడ్పీ కోఆప్షన్ సభ్యులు జాని మియా, మండల పార్టీ అధ్యక్షుడు తొగరు రమేష్, శీలం సైదులు, కొండా సైదయ్య, వల్లా నర్సిరెడ్డి, దేవబత్తిని సురేష్ ప్రసాద్, అనంతు సైదయ్య, శెట్టి సురేష్ నాయుడు, జొన్నలగడ్డ శ్రీనివాస రావు, వెంకటప్పయ్య, బడేటి చంద్రయ్య, గన్నా నరసింహారావు, కొంపల్లి వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలి

కోదాడ రూరల్, మే 31 ప్రభాతవార్త



జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా పనులు చేసిన కూలీలకు పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ముల కలపల్లి రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల పరిధిలోని రెడ్లకుంట గ్రామంలో ఉపాధి హామీ పని ప్రదేశాన్ని ఆయన సంఘ నాయకులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారుల నిర్లక్ష్యం కారణంగా గత సంవత్సరం పనిచేసిన వేతనాలు, ఈ ఏడాది రెండు నెలలకు సంబంధించిన వేతనాలు రాలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తీవ్రమైన ఎండలో కూలీలు కష్టపడి పని చేస్తున్నప్పటికీ వేతనాలు అందకపోవడం సరైంది కాదన్నారు. వేతనాలు సకాలంలో అందించడంలో, సౌకర్యాలు అమలు జరపడంలో అధికార యంత్రాంగం పూర్తిగా విఫలమైందన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకుని ఉపాధి హామీ పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యకాస రాష్ట్ర కమిటీ సభ్యురాలు వెలిదె పద్మావతి, ఉపాధి హామీ కూలీలు రెడపంగు హుస్సేన్, మల్లెల పిచ్చయ్య, రామారాణి, పద్మ, లక్ష్మమ్మ, మోదేను తదితరులు పాల్గొన్నారు.

## పొగాకు వాడకం క్యాన్సర్లకు కారకం

అనంతగిరి, మే 31 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా పొగాకు వలన ఏర్పడే దుష్పరిణామాలపై, సిగరెట్ మానేయాలనుకునే వారి కొరకు ఉచిత టోల్‌ఫ్రీ నెంబర్ పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అసంక్రమిత వ్యాధుల నివారణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ పొగాకు వినియోగం వలన కలిగే నష్టాలను ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. పొగాకు నమలడం, తాగడం వలన ఎన్నో రకాల క్యాన్సర్లు వచ్చే అవకాశం ఉందని ఆయన తెలిపారు. నోటి క్యాన్సర్, గొంతు క్యాన్సర్, ఊపిరితిత్తుల క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందన్నారు. బహిరంగ ప్రదేశాల్లో దూమపానం నేరమని, బహిరంగ ప్రదేశాల్లో దూమపానం చేసే వారికి రూ. 200 జరిమానా విధించవచ్చన్నారు. పొగాకు మానేయడం వలన అనేక ప్రయోజనాలు ఉన్నాయని తెలిపారు. దూమపానం మానేయాలనుకునే వారు టోల్‌ఫ్రీ నెంబర్ 1800112356కు కాల్ చేస్తే మానేయడానికి సంబంధించిన ఉచిత సూచనలు, సలహాలు ఇస్తారని, ఇట్టి సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి రంజిత్‌రెడ్డి, డాక్టర్ తేజస్విని, బేబీ రాణి, ఉపేందర్, వాణి, హరిందర్‌రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## తాగు నీటి సమస్యను పరిష్కరించాలి

ప్రభాతవార్త, సూర్యాపేట



వేసవి దృష్ట్యా జిల్లాలో తాగు నీటి సమస్య లేకుండా పరిష్కరించాలని కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. బుధవారం మండలంలోని యెండ్లపల్లి గ్రామంలో మిషన్ భగీరథ నీరు సక్రమంగా సరఫరా కాకపోవడంతో ఆయన పరిశీలించారు. ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకు, ఇంట్రా పైప్‌లైన్‌ను పరిశీలించి మూడు రోజుల్లో సమస్యను పరిష్కరించాలని లేని పక్షంలో చర్యలు తప్పవన్నారు. ఎవెన్యూ ప్లాంట్ కింద పెరుగుతున్న మొక్కలను చూసి పలు మొక్కలను దగ్గం చేసిన వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ గ్రిడ్ ఈఈ వెంకటేశ్వర్లు, ఇంట్రా ఈఈ వెంకటేశ్వరరావు, తహసీల్దార్ వెంకన్న, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఏఈ భరత్ తదితరులు పాల్గొన్నారు.

## కబడ్డీ టీమ్‌ను అభినందించిన కలెక్టర్

ప్రభాతవార్త, సూర్యాపేట

రాష్ట్ర స్థాయి సీఎం కప్ 2023 పోటీలలో సూర్యాపేట పురుషుల కబడ్డీ టీమ్ రాష్ట్ర స్థాయిలో ద్వితీయ బహుమతిని గెలుచుకుంది. బుధవారం కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ టీమ్ సభ్యులను అభినందించారు. హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీలలో ద్వితీయ స్థానం పొందిన టీమ్ సభ్యులు శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి చేతుల మీదుగా కప్పు అందుకున్నారు. మరిన్ని విజయాలు సాధించాలని జిల్లాకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కలెక్టర్ వెంకట్రావ్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ఆకాంక్షించారు.



## వివోఏల సమ్మె మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హామీ మేరకు సమ్మె విరమిస్తున్నాం

**తిప్పర్తి, మే 31, ప్రభాతవార్త:**
ఐకెపి వివోఏల సమ్మె డిమాండ్లపై సానుకూలంగా స్పందించిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హామీతో వివోఏల సమ్మె తాత్కాలికంగా విరమిస్తున్నట్లు సిఐటియు తిప్పర్తి మండల కన్వీనర్ భీమగాని గణేష్ అన్నారు. బుధవారం ఐకెపి వివోఏల సమ్మె శిబిరంలో గణేష్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 45రోజులుగా జరుగుతున్న వివోఏల సమ్మెకు ప్రభుత్వం స్పందించి ప్రభుత్వానికి కొంత సమయాన్ని ఇవ్వండి అని సాధ్యమైనంత వరకు పరిష్కరిస్తామని రాష్ట్ర పంచాయితీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. సెర్ప్ ఉద్యోగులు గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని కనీస వేతనం రూ. 26వేలు




ఇవ్వాలని 10లక్షల భీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్లపై తెలంగాణ ఐకెపి ఉద్యోగుల సంఘం సిఐటియు ఆధ్వర్యంలో సమ్మె చేస్తున్న నేపథ్యంలో మంగళవారం హైద్రాబాద్‌లో ఆ యూనియన్ ప్రతినిధుల బృందంతో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు యూనియన్‌తో చర్చలు జరిపి చర్చల మీద సానుకూలంగా స్పందించి త్వరలో సమ్మె డిమాండ్లను పరిష్కరిస్తామని తెలియజేయడం జరిగింది. ఈకార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు మంత్రాల మంగమ్మ, ఐకెపి వివోఏల ఉద్యోగుల సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు ఎలుక కోటిరెడ్డి, లెంకల వసంత నాగరాజు, మల్లయ్య, విజయపార్వతి సువర్ణ పుష్ప, యాదమ్మ, అన్నపూర్ణ, స్రవంతి, రమణ, సంధ్య, సునీత, రాణి, అశ్విని, రేణుక, నాగమ్మ, రుమాన, జయమ్మ, వసుమతి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతంలో వ్యవసాయ అనుబంధ పరిశ్రమలు కీలకం

**మునగాల, మే 31 ప్రభాతవార్త**



గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతంలో వ్యవసాయ అనుబంధ పరిశ్రమలు కీలకపాత్ర పోషిస్తాయని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని కొక్కిరేణిలో ఫౌల్ట్రీ ఫారాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్వకాలం నుండి రైతులు వ్యవసాయానికి అనుబంధంగా పెంచుకుంటూ వస్తున్నారన్నారు. స్వయం ఉపాధి పథకాల ద్వారా గ్రామీణ నిరుద్యోగిత తగ్గడంతో పాటు కుటుంబాలు ఆర్థికంగా బలోపేతం అవుతాయన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఫౌల్ట్రీ ఫారాలు, డెయిరీ ఫారాల ఏర్పాటుకు రుణాలు అందజేస్తుందన్నారు. స్వయం ఉపాధి ఏర్పాటు చేసుకునే వారికి తన వంతు సహకారం అంది స్తానన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, కట్ల సతీష్‌కుమార్, దుర్గారావు, సాంబయ్య, వెంకన్న, వెంకటరామయ్య, సర్పంచ్ రాజు, బ్రహ్మం, నందిగామ సైదులు, వెంకటోరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## పల్స శ్రీనుగౌడ్ ఆధ్వర్యంలో పట్టణ కార్యవర్గ సమావేశం

**నకిరేకల్,మే 31, ప్రభాతవార్త:**
భారతీయ జనతా పార్టీ నకిరేకల్ పట్టణ అధ్యక్షులు పల్స శ్రీనుగౌడ్ ఆధ్వర్యంలో పట్టణ కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా ఉపాధ్యక్షులు ఐతగోని అనిత మాట్లాడుతూ తెలంగాణ రేపు వచ్చే ప్రభుత్వం బిజెపి కాబట్టి ప్రజలు కూడా బిజెపి ప్రభుత్వాన్ని ఆధరిస్తున్నారని తెలిపారు. కావున ప్రతి కార్యకర్త ఒక్కొక్క సైనికుడై కమలం పువ్వుని ప్రజల్లోకి తీసుకెళ్ళాలని కోరుతూ భారత ప్రధాని నరేంద్రమోదీ 9 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రధాని ప్రవేశపెట్టిన పథకాలను గడప గడపకు తీసుకెళ్ళాలని కార్యకర్తలకు దిశ నిర్దేశం చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శులు మైల శ్రీనివాస్, అప్పం



అంజయ్య, ఉపాధ్యక్షులు వనం వేణు, సింగిరెడ్డి, శ్యామ్‌రెడ్డి, ఎస్‌సి మోర్చా పట్టణ అధ్యక్షులు చినేని జానీ, కోశాధికారి మిర్యాల యాదగిరి, సోషల్ మీడియా టౌన్ కన్వీనర్ కోట శ్రీను, కేంద్ర ప్రభుత్వం పథకాల నియోజకవర్గ కన్వీనర్ నడికుడి నవీన్, ప్రశాంత్ తదితర మిత్రులు పాల్గొన్నారు.

## జూన్ 3 నుండి బడిబాట

**కోదాడ టౌన్, మే 31 ప్రభాతవార్త**
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జూన్ 2న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం, 20న విద్యా దినోత్సవంతో పాటు 3వ తేదీ నుండి 9వ తేదీ వరకు ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ప్రొఫెసర్ జయశంకర్ బడిబాటను బాధ్యతగా నిర్వహించాలని కోదాడ డివిజన్ విద్యాధికారి ఎండి సలీం షరీఫ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ స ందర్భంగా ఆయన బడిబాటకు సంబంధించిన కార్యాచరణ షెడ్యూల్‌ను వెల్లడించారు. నేడు ఎస్ఎంసి సభ్యులు, తల్లిదండ్రులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, స్వయం సహాయక సంఘాలు, ఆశా కార్యకర్తలతో సర్పంచ్‌ల అధ్యక్షతన గ్రామసభ నిర్వ హించాలని తెలిపారు. సభలో బడిబాట లక్ష్యాలను సాధించడానికి కార్యా చరణ ప్రణాళిక రూపొందించుకోవాలని తెలిపారు. అనంతరం పాఠశాల స్థాయిలో రోజు వారీ కార్యక్రమంలో భాగంగా 3వ తేదీ నుండి 9వ తేదీ వరకు విద్యార్థుల నమోదు, డోర్ టు డోర్ ప్రచార కార్యక్రమాలు నిర్వహించ నున్నట్లు తెలిపారు.

## నూతన పట్టువస్త్రాలంకరణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్సీ యం.సి కోటిరెడ్డి

**గుర్రంపోడ్, మే 31, ప్రభాతవార్త:**



శ్రీ శివసాయి ఫంక్షన్ హాల్ దర్వేశిపురం నందు నాగార్జునసాగర్ నియోజకవర్గం గుర్రంపోడ్ మండలం, కొత్తలాపురం గ్రామ వార్డు నెంబర్ బెజవాడ వెంకటయ్య కుమార్తె, కుమారుడు కళ్యాణి, జగన్ నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవంలో నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ యంసి కోటిరెడ్డి పాల్గొని ఆశీర్వదించారు. వీరితో పాటు జెడ్పిటిసి గాలి రవికుమార్ గౌడ్, తిరుమలగిరి (సాగర్) మండల యంపిపి భగవాన్ నాయక్, మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు రావుల పాటి భాస్కర్, మండల రైతు బంధు సమితికో ఆర్డినేటర్ బల్గురి నగేష్, మొసంగి సర్పంచ్ కృష్ణప్రసాద్, మాజీ మండల అధ్య క్షులు గుండెబోయిన కిరణ్‌కుమార్ యాదవ్, బొమ్ము అశోక్, ఉపసర్పంచ్ ఆడేపు లింగయ్య, యానక వేణు, చల్ల యాదగిరి,పాల్గొన్నారు.

## ప్రశాంతంగా అవిశ్వాస తీర్మానం

### పంతం నెగ్గించుకున్న వార్డు సభ్యులు

**కోదాడ రూరల్, మే 31 ప్రభాతవార్త**



మండల పరిధిలోని అద్దూరు గ్రామంలో ఉప సర్పంచ్‌పై ఏర్పాటు చేసిన అవిశ్వాస తీర్మానం బుధవారం ప్రశాంతంగా అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో పోలీస్ పహారాలో 144 సెక్షన్ విధించి అవిశ్వాస తీర్మానం నిర్వహించారు. గ్రామంలోని గ్రామపంచాయితీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అవిశ్వాస తీర్మానంలో మొత్తం వార్డు సభ్యులు 8 మంది ఉండగా ఐదుగురు వార్డు సభ్యులు హాజరయ్యారు. అవిశ్వాస తీర్మానం చేతులు ఎత్తి నిర్వహించారు. దీంతో ఐదుగురు వార్డు సభ్యులు కూడా చేతులెత్తి ఓటు వేశారని ఆర్డీవో కిషోర్‌కుమార్ తెలిపారు. దీంతో వార్డు మెంబర్లు కొంత మంది వాళ్ళు అనుకున్న పంతం నెగ్గించుకున్నారు. మొదటిసారి వాయిదా పడిన అవిశ్వాస తీర్మానం రెండోసారితో ఎట్టకేలకు తెరపడడంతో గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు.

## అవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలిః స్పెషల్ అఫీసర్ రాజ్‌కుమార్

**హాలియా, ప్రభాతవార్త. మే 31ః**



తెలంగాణ రాష్ట్ర అవిర్భావ దినోత్సవాన్ని జూన్ 2వ తేదీ నుంచి నాగార్జునసాగర్ నియోజకవర్గంలో ఘనంగా జరుపుకోవాలని నియోజకవర్గ స్పెషల్ అఫీసర్ రాజ్‌కుమార్ వివిధ శాఖల అధికారులకు సూచించారు. బుధవారం అనుముల మండలంలోని కొత్తపల్లి రైతు వేదికలో నియోజక వర్గం లోని అన్ని శాఖల ముఖ్య అధికారులచే సమావేశం నిర్వహించారు. అవిర్భావ దినోత్సవ నిర్వాహణపై సమీక్షించారు. 2వ తేదీన అన్ని కార్యాలయాల్లో పతాక అవిష్కరణతో అవిర్భావ దినోత్సవ ఉత్సవాలు ప్రారంభమవుతాయని ఈఉత్సవాలు 22వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి రోజు ఏ కార్యక్రమం నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం అదేశాల మేరకు అప్పగించిన బాధ్యతలను అయా శాఖల అధికారులు సమన్వయంతో బాధ్యతగా వ్యవహరించి జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో దలిత బంధు ఏడీ శ్రీనివాస్, వెంకట్‌రవీందర్, టి.నాగయ్య, తహసీల్దార్‌లు మంగా, పాండునాయక్, సైదులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమ్ స్వరూప్ మినిస్ట్రీస్ డాక్టర్ పాల్ విశ్వనాథం ఆధ్వర్యంలో నిత్యావసర వస్తువుల పంపిణీ

**కేతేపల్లి, మే 31, ప్రభాతవార్త:**
ప్రేమ్ స్వరూప్ మినిస్ట్రీస్ డాక్టర్ పాల్ విశ్వనాథం ఆధ్వ ర్యంలో చెరుకుపల్లి గ్రామంలో 20 మందికి పేదలు వితంతువులు అంగవైకల్యం కలిగిన వారికి నిత్యా వసర వస్తువులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్య క్రమానికి పాస్టర్ జిల్లా శాంత కుమార్ అధ్యక్షత వహించగా గ్రామ సర్పంచ్ బొస్క ప్రసాద్



పాల్గొని మాట్లాడారు. ఇట్లాంటి సామాజిక సేవా కార్యక్రమాలు పేదవారికి వితంతువులకు అంగవైకల్యం కలిగిన వారికి ఎంతో ప్రోత్సాహకరంగా ఆదరణగా ఉంటుంది ఇది నిర్వహించిన ప్రేమ్ స్వరూప్ మినిస్ట్రీస్ వారికి ధన్యవాదాలు తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి ప్రభాకర్, లింగయ్య, షాంసన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేసిన దైద రవీందర్

**కేతేపల్లి, మే 31, ప్రభాతవార్త:**
కేతేపల్లి మండల ఇనుపాముల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త మండల నగేష్ యాదవ్ మృతి చెందడంతో కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి దైద రవీందర్ పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి దహనసంస్కారాలకు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. కేతేపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంపసాటి శ్రీనివాస్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెగోని వెంకన్నగౌడ్, శ్రీను సైదులు, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ బలోపేతం కోసం సమన్వయంతో పనిచేయాలి





## : ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

**బీబీనగర్, మే 31 ప్రభాతవార్త**

బిఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేయడం కోసం ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్య కర్తలు పనిచేయాలని భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. బీబీనగర్ మండల పరిధిలోని నెమరుగొమ్ముల గ్రామంలో విఎల్ఎన్ గార్డెన్స్‌లో కొండమడుగు, గూడూరు, జైనపల్లి, మహదేవ పురం, జమీలాపేట, నెమరుగొమ్ముల, ాయరావు పేట, జియాపల్లి, జియాపల్లితండా, మీది తండా గ్రామాల్లోని బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసం గించారు. తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశంలో ఏ రాష్ట్రంలో అమలు కావడం లేదన్నారు. బిఆర్ఎస్ సంక్షేమ పథకాలను ఇంటింటికి తీసుకెళ్లి విస్తృత ప్రచారం కల్పించా లన్నారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కారం చేస్తూ ముందుకు సాగాలన్నారు. ఈ సందర్భంగా పలువురు బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ మండల, గ్రామాల నాయకుల మధ్య సమన్వయం లోపించిందని, రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని సమన్వయపర్చాలని కోరారు. అందరూ ఐక్యమత్యంగా ఉంటేనే పార్టీ బలోపేతం అవుతుంద న్నారు. రానున్న ఎన్నికల్లో భువనగిరిలో పైళ్ల శేఖర్‌రెడ్డి, రాష్ట్రంలో కేసిఆర్‌లు హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయ మన్నారు. ఈ సమావేశంలో ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్, జెడ్పీటిసి గోలి ప్రణీత పింగల రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ మెట్టు శ్రీనివాస్‌రెడ్డి, వైస్ ఎంపిపి వాకిటి గణేష్‌రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాచమల్ల శ్రీనివాస్, చింతల సుదర్శన్‌రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, ఆయా గ్రామాల గ్రామశాఖ అధ్యక్ష, కార్యదర్శులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌దే విజయం : టి.పిసిసి ప్రధాన కార్యదర్శి చల్లమల్ల

**చౌటుప్పల్, మే 31 ప్రభాతవార్త**



రానున్న ఎన్నికల్లో దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని టి.పిసిసి ప్రధాన కార్యదర్శి, మునుగోడు ఇంచార్జీ చలమల్ల కృష్ణారెడ్డి అన్నారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ, డి.నాగారం గ్రామాలకు చెందిన పలువురు బిఆర్ఎస్, బిజెపి పార్టీలకు చెందిన నాయకులు ఆయా పార్టీలకు రాజీనామా చేసి కృష్ణా రెడ్డి నాయకత్వంను బలపర్చుతూ బుధవారం ఆయన సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువాలు వేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఇక నుంచి ఏ ఎన్నిక జరిగినా కాంగ్రెస్ గెలుపు ఖాయమన్నారు. గ్రామ స్థాయిలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తూ మునుగోడులో కాంగ్రెస్ జెండా ఎగురవేయడం కోసం సైనికుల్లా పని చేయా లన్నారు. గత కొంత కాలంగా కాంగ్రెస్ పార్టీని వీడిన వారు సైతం పార్టీలోకి వచ్చేందుకు సుముఖంగా ఉన్నారని, పార్టీ అభివృద్ధి కోసం పనిచేసే ప్రతి ఒక్కరికి సరైన సమయంలో సముచి ప్రాధాన్యత లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, బోయ దేవేందర్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఊదరి శ్యామ్‌సుందర్, కేతరాజు అచ్చ య్య, పన్నాల రాజిరెడ్డి, మాజీ ఎంపిటిసి మల్కాపురం నర్సింహ, రాసల జంగయ్య, బండి ముత్యం, ఇట్టగోని మురళి, ఊదరి నర్సింహ, ఏదుళ్ల నరేందర్‌రెడ్డి, యానాల మధన్‌రెడ్డి తదితరు లుండగా, కాంగ్రెస్‌లో చేరిన వారిలో డి.నాగారం కు చెందిన హజరత్, కంచుకట్ల సాయి చౌటుప్పల్‌కు చెందిన పబ్బు వినోద్, రావుల రాహుల్ రెడ్డి, ఉదావత్ జయంత్, చామల నాగేందర్, తంగడపల్లికి చెందిన ఉప్పరగోని అంజయ్య, అంతటి యాదయ్య, బాషయ్య లున్నారు.

# కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పాటుపడాలి

## : బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల

**సంస్థాన్‌నారాయణపురం, మే 31 ప్రభాతవార్త**



రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి కోరారు. మండలంలోని సర్వేల్ గ్రామ కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 8 ఏళ్ల కాలంలో కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలతో ప్రజలకు ఆయా ప్రభుత్వాలపై నమ్మకం పోయిందన్నారు. ప్రజా వ్యతిరేక విధనాలను ప్రజల్లోకి తీసుకెళ్లి కాంగ్రెస్ గెలుపు కోసం పాటుపడాలన్నారు. ఈ సందర్భంగా గ్రామ నూతన కమిటీని ఎన్నుకున్నారు. షేక్ షబ్బీర్‌ను ఏకగ్రీవంగా గ్రామశాఖ అధ్యక్షునిగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఏపూరి సతీష్, డిసిసి ఉపాధ్యక్షులు మందుగుల బాలక్రిష్ణ, రాసమల్ల యాదయ్య, ఎండి.అక్బర్ అలీ, చిలుకరాజు లక్ష్మయ్య, చాపల నర్సింహ, పాండు, బొల్ల సత్యనారాయణ, వీరమల్ల స్వామి, ఎర్ర వెంకటేశం, చిలువేరు నర్సింహ, జెలాల మార్కండేయ, మానుపాటి సతీష్, గుత్తా ఈశ్వర్‌రెడ్డి, గాదె శంకరయ్య, హరి, అంజయ్య, యాదయ్య, శంకర్‌రెడ్డి, నరేష్, వినోద్, మహేష్, బోయ నర్సింహ, రాజురెడ్డి, చాడ శ్రీను, శంకర్, నల్లబోతు రాజు తదితరులున్నారు.

# అయ్యప్ప స్వామి దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాలు

**చౌటుప్పల్, మే 31 ప్రభాతవార్త**

చౌటుప్పల్‌లోని శ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవాయల 8వ వార్షిక బ్రహ్మోత్సవాలు ఈ నెల 3 నుంచి మూడు రోజుల పాటు నిర్వహించనున్నారు. ఈ మేరకు బుధవారం ఆలయ ఆవరణలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, ఆలయ కమిటీ అధ్యక్షులు బొబ్బిళ్ల మురళి ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాల కరపత్రాలను ఆవిష్కరించారు. ఉత్సవాలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, కాంశెట్టి భాస్కర్‌గుప్తా, చింతల సాయిలు, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, తూర్పాటి శంకర్, అల్లుబెల్లి అనిల్, అంతటి రాము, చెవ్వగోని వెంకటేశం, పెద్దగోని రమేష్, బొడ్డు రాజేందర్‌రెడ్డి, చెవ్వగోని మహేష్, ఆలయ అర్చకులు ఓంకార శాస్త్రి, మంచికంటి రమేష్, సూర్యనారాయణ, కర్నాటి శ్యామ్ తదితరులున్నారు.



# ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవ వేడుకలు

**చౌటుప్పల్, మే 31 ప్రభాతవార్త**




ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా డిఎంహెచ్‌ఓ డా॥కె.మల్లికార్జున్‌రావు ఆదేశాల మేరకు బుధవారం తంగడపల్లి పిహెచ్‌సి ఆధ్వర్యంలో అవగాహణ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డిఎంహెచ్ ఓ డా॥యశోద, సూపరిండెంట్ డా॥ఎం.సుమన్ కళ్యాణిలు మాట్లాడుతూ పొగాకు ఉత్పత్తులను బహిరంగ ప్రదేశాల్లో వాడటము నిషేధించామని, ఈ ఏడాది నినాదం మనకు ఆహారం కావాలి.. పొగాకు కాదు అని పొగతాగడం, దర్ల, నమలడం వల్ల ఊపిరితిత్తుల క్యాన్సర్, నోటి క్యాన్సర్ వచ్చే ప్రమాదంతో పాటు గుండెజబ్బులు ప్రభలే అవకాశం ఎక్కువగా ఉన్నాయని, పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా పట్టణంలో అవగాహన సమావేశం, సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌సి వైద్యాధారిణి అలివేలు, డా॥ కాటం రాజు, వైద్య సిబ్బంది తదితరులున్నారు.

# మల్కాపురంలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

**చౌటుప్పల్, మే 31 ప్రభాతవార్త**



చౌటుప్పల్ మండలం దండుమల్కాపురం గ్రామ శివారులో తుర్కగూడెం రోడ్డులో సుమారు 60 నుంచి 65 ఏళ్ల మధ్య వస్సు గల గుర్తు తెలియిన వ్యక్తి మృతదేహం బుధవారం పోలీసులు గుర్తించారు. బిక్షాటన చేసుకుంటూ వస్త్రా పిట్స్, ఇతర ఆరోగ్య సమస్యల కారణంగా అక్కడ పడిపోయి మృతి చెందినట్లుగా పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తూ ఈ మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపతున్నట్లు ఎస్ఐ పాండు తెలిపారు.

# విద్యుధాఘాతానికి గుర్రై గేదె మృతి

**చౌటుప్పల్, మే 31 ప్రభాతవార్త**



చౌటుప్పల్ మండలం జైకేసారం గ్రామంలో సమిరెడ్డి రాంరెడ్డికి చెందిన బ ర్రెదూడ విద్యుధఘాతానికి గుర్రై మృతి చెందిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. బాధిత రైతు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పిడుగుపాటుకు గుర్రై విద్యుత్ వైర్లు తెగిపడిపోయాయి. విద్యుత్ వైర్లు తెగి పడిన ప్రాంతంలో మేత కోసం వెళ్లిన దూడల విద్యుదాఘాతానికి గుర్రై మృతి చెందినట్ల తెలిపారు. ఈ మేరకు పశువైద్యులు, విద్యుత్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని పంచనామ నిర్వహించారు. బాధిత రైతుకు పరిహారం అందించాలని పలువరు రైతులు కోరారు.

# మాజీ సీఎల్‌పీ నేత జానా పరామర్శ

**హాలియా, ప్రభాతవార్త. మే 31:**



అనుముల మండలం చల్మారెడ్డిగూడెం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచ్ రావుల శ్రీనివాస్‌ను మాజీ సీఎల్‌పీ నేత కుందూరు జానారెడ్డి బుధవారం పరామర్శించారు. ఇటీవల శ్రీనివాస్ తల్లి రావుల అకుమంచమ్మ మృతి చెందడంతో వారి ఇంటికి వచ్చి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కుందూరు వెంకట్‌రెడ్డి, ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి తదితరులు ఉన్నారు.

## పేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన రంజిత్‌యాదవ్

**హాలియా, ప్రభాతవార్త. మే 31:**



అనుముల మండలం మదారిగూడెం గ్రామానికి చెందిన కుమార్తె ప్రధానంనకు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మన్నెం రంజిత్‌యాదవ్ 10వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని బుధవారం అందజేశారు. ఈసందర్బంగా మాట్లాడుతూ పేద కుటుంబానికి అసరాగా తన వంతుగా సహాయాన్ని అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో అనుముల మండల ఎంపీపీ పేర్ల సుమతిపురుషోత్తం, మైనార్టీ జిల్లా నాయకులు అంజద్‌ఖాన్, ఉద్యమకారుడు షేక్ మక్బూల్, మండల మైనార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ జానీ, మోటమర్రి సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సీఏం కప్ మహిళా కబడ్డీ విజేత నల్లగొండ

**హాలియా, ప్రభాతవార్త. మే 31:**



సీఏం కప్ తెలంగాణ రాష్ట్ర మహిళా కబడ్డీ విభాగంలో నల్లగొండ జిల్లా ప్రథమ బహుమతి కైవసం చేసుకుంది. నల్లగొండ మహిళా జట్టుకు హైదరాబాద్‌లో బుధవారం నిర్వాహకులు స్పోర్ట్స్ కార్పోరేషన్ చైర్మన్ అంజనేయులుగౌడ్ చేతుల మీదుగా మొమెంటో అందుకున్నారు. విజేతలను మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, సాగర్ ఎమ్మెల్యేన నోముల భగత్ కబడ్డీ అసోసియేషన్ జిల్లా సెక్రటరీ కర్తయ్య, మహిళా కబడ్డీ కోచ్ అన్వర్‌ఖాన్‌లు అభినందించారు. ఈసందర్బంగా గెలిచిన జట్టుకు ప్రభుత్వం లక్ష రూపాయల ప్రైజు మనీని అందజేసింది.

## ఉచిత వైద్య శిబిరం అభినందనీయం

**చిట్యాల రూరల్, మే 31 ప్రభాతవార్త**



గ్రామంలో ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న ప్రజల కోసం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని సర్పంచ్ బుర్రి రవీందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని వట్టిమర్తి గ్రామంలో జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సన్‌రైజ్ ఆసుపత్రి వారి సౌజన్యంతో బుధవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన వైద్య శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ శిబిరంలో సుమారు 120 మందికి వైద్యురాలు ప్రీతి వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్‌హెచ్ఎఐ సంస్థ ప్రతినిధి భానుప్రసాద్, ఆసుపత్రి ప్రతినిధి సాంబశివ, ప్రోగ్రాం అధికారి శ్రీనివాసరెడ్డి, ప్రతినిధులు రామకృష్ణ, సాంబశివ తదితరులు పాల్గొన్నారు.

## భాధిత కుటుంబానికి కాలనీ వాసుల చేయూత

**చిట్యాల రూరల్, మే 31 ప్రభాతవార్త**



మండలంలోని ఏపూర్ గ్రామంలోని విద్యానగర్ కాలనీకి చెందిన తర్ర సురేష్ యాదవ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ మేరకు గ్రామంలో ఆయన నివాసం ఉంటున్న విద్యానగర్ కాలనీవాసులు సేకరించిన రూ. 38 వేలు నగదును మృతుని కుటుంబానికి బుధవారం ఆర్థిక సాయంగా అందజేశారు. కాలనీలో ఏ ఒక్కరికి ఆపద ఉన్నా అండగా ఉంటామని కాలనీవాసులు తెలిపారు.

## దశాబ్ది ఉత్సవాలను సమన్వయంతో విజయవంతం చేయాలి





### ...ఎమ్మెల్యే రవీంద్రకుమార్

**దేవరకొండ,31మే,ప్రభాతవార్త:**

జూన్ 2నుండి ప్రారంభం కానున్న దశాబ్ది ఉత్సవాలను అధికారులు , ప్రజా ప్రతినిధులు సమ న్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని దేవరకొండ ఎమ్మెల్యే , బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ పిలుపు నిచ్చారు. తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల నిర్వహణపై అధికారులు,ప్రజా ప్రతినిధులతో బుధవారం దేవరకొండ పట్టణంలో అంబేద్కర్ భవనంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్య మంత్రి కెసిఆర్ ఆదేశాలమేరకు జూన్2నుండి 22వ తేదీవరకు దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలన్నారు. జూన్2న మొదటిరోజు జాతీయ జెండా ఆవి ష్కరణ కార్యక్రమం ఉంటుం దని వివరించారు. జూన్ 3నుండి వివిధ శాఖల ద్వారా ప్రతి రోజు ఒక్కో అంశంపై ఉత్సవాలు నిర్వహించాలని సూచించారు. ఆశించిన ఫలితాలు రావాలంటే ప్రజా ప్రతినిధులు అధికారులు కష్టపడి పని చేయాలని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేసిందని, 9ఏండ్లుగా సాధించిన విజయాలను ప్రజలకు వివరించాలని, వివిధ శాఖల ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమాలను షెడ్యూల్‌కు అనుగుణంగా విజయవంతం చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ప్రభుత్వం నియోజక వర్గంలో వేల కోట్ల రూపా యలతో అభివృద్ధి , సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని, చేసిన పనులపై ప్రజలకు వివ రించడం అందరి బాధ్యత అని ఆయన గుర్తు చేశారు. ఈ సమావేశంలో ఆర్డీవో గోపిరాం, ఎంఎ పిలు మాధవరం సునీత జనార్ధన్‌రావు, వంగాల ప్రతాప్‌రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్లు పల్లా ప్రవీణ్‌రెడ్డి, తూమ్ నాగార్జునరెడ్డి, ముక్కమల బాలయ్య, వెలుగురి వల్లపురెడ్డి, శ్రీనివాస్‌రావు, సర్పంచుల ఫోరం అధ్యక్షులు శ్రీను నాయక్, శ్రీనివాస్ గౌడ్,శ్రీను, అంజిరెడ్డి, మున్సిపల్ కమీషనర్ వెంక టయ్య, సిఐ.శంకర్‌గౌడ్, తహ సీల్దార్‌లు, ఎంపిడివోలు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో యువతి మృతి

**దేవరకొండ,31మే,ప్రభాతవార్త:**





అనుమానాస్పద స్థితిలో యువతి మృతి చెందిన ఘటన దేవరకొండ మండలంలో బుధవారం వెలుగుచూసింది.గ్రామస్తులు , పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మైనంపల్లి గ్రామ పంచాయితి కొర్ర తండాకు చెందిన నేనావత్ మాన్సింగ్ కుమార్తె చిన్ని(18) రెండు రోజులుగా కనబడక పోవడంతో బంధువుల ఇంటి వెళ్లిందనే అనుమానంతో వారికి సమాచారం ఇచ్చి వెతికినా దొరకలేదు.బుధవారం చిన్ని తల్లిదండ్రులు స్థానిక పోలీస్ స్టేషన్‌లో మిస్సింగ్ కేసు పెట్టడానికి వెళ్లారు. అంతలోనే మైనంపల్లి గ్రామ శివారులో ఉన్న వ్యవసాయ బావిలో నీటిలో తేలియాడుతున్న మృత దేహాన్ని చూసిన గొర్రెల కాపర్లు కొర్ర తండాకు సమాచారం అందించారు. వెంటనే తండాకు చెందిన కొంతమంది బావి వద్దకు చేరుకుని చూడగా చిన్నిగా గుర్తించిన తండావాసులు వెంటనే పోలీసులకు సమాచారం అందించడంతో హుటాహుటిన పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని గ్రామస్తుల సహాయంతో మృత దేహాన్ని వెలికి తీసి కొర్రతండాకు చెందిన చిన్నిగా గుర్తిం చారు. పోస్టుమార్టం నిమిత్తం దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తర లించారు.తమ కూతురి మృతికి కొర్ర తండాకు చెందిన విజయ్ అనే వ్యక్తిపై అనుమానం వ్యక్తం చేసూనత మృతురాలి తండ్రి మాన్సింగ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ శంకర్ గౌడ్ తెలిపారు.

## దేవాలయ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం

**చిట్యాల రూరల్, మే 31 ప్రభాతవార్త**



మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలోని శ్రీ రామలింగేశ్వరస్వామి దేవస్థానం నూతన చైర్మన్‌గా చెరుకు మధుసూదన్‌గౌడ్, ధర్మకర్తలుగా పైళ్ల పారిజాత నర్సింహా, బుస్సు యాదయ్య, అను ముల నాగభూషణచారి, రాచకొండ మల్లేశం లు నియమితులయ్యారు. దేవదాయ, ధర్మదాయ శాఖ చౌటుప్పల్ మండల ఆలయ అధికారి చిత్తడి వెంకటరెడ్డి, ఆలయ ఇంచార్జి అధికారి అంబటి నాగిరెడ్డిలు బుధవారం ఆలయంలో నూతన పాలకవర్గ సభ్యులు, ధర్మకర్తలకు పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించి నియామక పత్రా లను అందజేశారు. అనంతరం పదవీ ప్రమాణ స్వీకారం చేయించారు. అ ంతకు ముందు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా ఆలయ అర్చకులు రాగిచేడు జయంత్‌కుమార్ వారికి స్వామి వారి వేద ఆశీర్వచనాలు అందజేశారు. పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు నూతన పాలకమండలికి శాలువాలు కప్పి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా దేవాలయ చైర్మన్ మాట్లాడుతూ దేవాలయ అభివృద్దికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని, జాతరలో భక్తులకు కావాల్సిన అన్ని సౌకర్యాలను కల్పిస్తామన్నారు. తన నియామకానికి సహ కరించిన ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, ప్రజాప్రతినిధులు, నాయ కులకు కృతజ్ఞతలు తెలి పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రత్నం పుష్పమ్మ నర్సింహ, ఉపసర్పంచ్ రాచకొండ శ్రీనివాస్, కార్యదర్శి కృష్ణయ్య, కోయగూర నర్సింహ, గోపగోని నర్సింహ, బొడిగె బాలరాజు, రాచకొండ కిష్టయ్య, మారగని శివశంకర్‌గౌడ్, నమ్ముల విజయ్‌కుమార్‌గౌడ్, బండ కిష్టయ్య, నార్సింగ్ వెంకటేష్, భీమిడి చిన్న వెంకటరెడ్డి, దోర్నాల రామచంద్రం, అన్నెబోయిన వెంకటేశం, చెరుకు స్వామి, కుంభం భాషయ్య, నమ్ముల కిష్టయ్య, సాయికుమార్, అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కోలాట సామాగ్రి కోసం ఆర్థిక సహాయం

**చిట్యాల, మే 31 ప్రభాతవార్త**

మున్సిపాలిటీలోని 1వ వార్డుకు చెందిన శివనేనిగూడెంకు చెందిన శ్రీ మహాలింగస్వామి కోలాట బృందం మహిళలకు గుత్తా వెంకటరెడ్డి ట్రస్టు చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి తరపున గుత్తా యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు రూ. 10 వేలు అందజేశారు. కోలాట సామాగ్రి కోసం కోలాట బృందం బాధ్యులు రుద్రవరపు నీలమ్మ బృందానికి నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుండెబోయిన సైదులు యాదవ్, మాజీ వార్డు సభ్యులు సిరిబోయిన యాదయ్య, టిఆర్ఎస్ నాయకులు పెండోట శ్రీను, నర్ర భిక్షంరెడ్డిలు పాల్గొన్నారు.



# లక్ష్మీదేవమ్మ మారెమ్మ అమ్మవార్ల చరిత్ర పుస్తకావిష్కరణ

*చిట్యాల రూరల్, మే 31 ప్రభాతవార్త*

మండల పరిధిలోని గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన కవి, రచయిత అంతటి సదానందంగౌడ్ రచించిన గుండ్రాంపల్లి గ్రామదేవతలు శ్రీశ్రీశ్రీ ఆదిపరాశక్తి లక్ష్మీదేవమ్మ మారెమ్మ అమ్మవార్ల చరిత్ర పుస్తకాన్ని గ్రామంలోని గౌడ సంఘంలో బుధవారం అఖిల భారత గౌడ సంఘం జాతీయ అధ్యక్షుడు కూరెళ్ల వేములయ్యగౌడ్, ప్రధాన కార్యదర్శి మిద్దెల మల్లేశంగౌడ్‌లు ఆవిష్కరించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఏళ్ల చరిత్ర కలిగిన ఈ ఆలయ విశిష్టత, అమ్మవార్లు ఈ ప్రాంతంలో కొలువై గ్రామ ప్రజలను కాపాడు తున్న అంశాలకు సంబంధించిన ఎన్నో విషయాలను సేకరించి పుస్తక రూపంలో సమాజానికి, భవిష్యత్ తరాలకు అందించేందుకు సదానందం చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఇటీవలే అమ్మవారి చరిత్రలపై పాటలను కూడా సీడీ రూపంలో తీసుకువచ్చారని తెలిపారు. అనంతరం సదానందంను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ చైర్మన్ చెరుకు మధుసూదన్‌గౌడ్, సంఘం



అధ్యక్షుడు బొడిగె బక్కశెట్టి, కౌండిన్య యువజన సంఘవ అధ్యక్షుడు బొడిగె ప్రభాకర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి బొడిగె సాయికుమార్, బత్తుల మల్లేశం గౌడ్, వీరమళ్ల కార్తీక్‌గౌడ్, నందగిరి ఆంజనేయులుగౌడ్, బొడిగె అంజయ్య, బత్తుల దేవయ్య, చెరుకు రామలింగం, పానుగుల్ల వెంకటేష్, గోపగోని లింగస్వామి,నమ్ముల అనిల్‌గౌడ్, బొడిగె విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

# బాల్య మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సాయం

*చిట్యాల రూరల్, మే 31 ప్రభాతవార్త*



తమతో పాటు కలిసి చదువుకున్న బాల్య మిత్రుడు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో తోటి మిత్రులు స్పందించి భాదిత కుటుంబానికి అండగా నిలిచి ఉదారతను చాటుకున్నారు. మండలంలోని నేరడ గ్రామానికి చెందిన లోగండి సత్యనారాయణ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. 1995-96 విద్యా సంవత్సరంతో ఆయనతో పాటు పదవ తరగతి చదివిన బాల్య మిత్రులు తోటి స్నేహితుల నుండి సేకరించిన రూ. 35 వేలు నగదును బుధవారం సత్యనారాయణ భార్యకు ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గంజి శ్రీనివాస్, భీష్మాచారి, చెదురువెల్లి మల్లేష్, వడ్డేగాని రమేష్, శ్రీనివాస్, కొంపల్లి రమేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలి : ఎంపిపి

*కట్టంగూర్, మే 31 ప్రభాతవార్త*




దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య సూచించారు. ఈమేరకు బుధవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో దశాబ్ది ఉత్సవాల సన్నాహక సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ జూన్ 2నుండి 21రోజుల పాటు నిర్వహించే దశాబ్ది ఉత్సవాలు అన్నిశాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, సర్పంచులు, ఎంపీటీసీలు, స్థానిక అధికారులు, నాయకులు సమన్వయంతో పనిచేస్తూ విజయవంతం చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ పోరెండ్ల సునీత, పిఎసిఎస్ చైర్మన్ నూక సైదులు, ఎంపిఓ మహ్మద్ ఆథర్‌ఫర్వేజ్, ఎపిఓ కడియం రాంమోహన్, వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

# పెద్దకాపర్తి ఉచిత దంత వైద్య శిబిరం

*చిట్యాల రూరల్, మే 31 ప్రభాతవార్త*



నార్కెట్‌పల్లి కామినేని దంత వైద్యశాల వారి సౌజన్యంతో మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలోని పంచాయితీ కార్యాల ఆవరణలో బుధవారం ఉచిత దంత వైద్య శిబిరాన్ని సర్పంచ్ మర్రి జలంధర్‌రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. గ్రామంలోని ప్రతి ఒక్కరు దంత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శిబిరానికి వచ్చిన వారి దంతాలను వైద్యులు పరీక్షించి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఆసుపత్రి పిఆర్‌వోలు చంద్రశేఖర్, నర్సింగ్‌రావు ఆధ్వర్యంలో గ్రామంలోని ప్రధాన వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ధూమపానం వలన కలిగే అనర్థాలను వివరించారు. పొగాకు ఉత్పత్తులను ఉపయోగించవద్దని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ యశోద్రాషా, డాక్టర్ రాధికమి త్ర, ఉపసర్పంచ్ నూతి సత్యశ్రీ వెంకటేశం, నాయకులు ఆవుల జానయ్య, ఏర్పుల దామోదర్, చేకూరి మల్లేష్, ప్రజాప్రతినిధులు, నాయకులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ శతాబ్ధి వేడుకలను విజయవంతం చేయాలి

*వేములపల్లి, మే 31 ప్రభాతవార్త*



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న తెలంగాణ దశాబ్ధి ఉత్సవాలను విజయవంతం చేయాలని రైతుబంధుసమితి వేములపల్లి మండల కో-ఆర్డినేటర్ మాలి శంకర్‌రెడ్డి తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 9సంవత్సరాలు పూర్తి చేసుకుని 10వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా దశాబ్ధి ఉత్సవాలను పెద్దఎత్తున నిర్వహిస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం అనంతరం తొమ్మిదేళ్ల కాలంలో మండలంలో సాధించి ప్రగతి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు తెలియజేసేందుకు నిర్వహించే కార్యక్రమంలో భాగంగా ఈనెల 3వ తేదీన శనివారం మండల కేంద్రంలోని రైతువేదికలో క్లస్టర్ పరిధిలోని రైతులతో సమావేశం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. క్లస్టర్ పరిధిలోని ప్రజా ప్రతినిధులు, అధికారులు, రైతులు, ప్రజలు భాగస్వాములై రైతు దినోత్సవం వేడుకలను విజయవంతం చేయాలని కోరారు. రైతు దినోత్సవం వేడుకల్లో పాల్గొనే రైతులందరికీ సామూహిక భోజనాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

# కన్నుల పండువగా అయ్యప్ప ఆలయ ప్రతిష్టాపనోత్సవాలు

## భారీగా హాజరైన భక్తజనసందోహం

## అయ్యప్ప నామస్మరణలతో మారుమ్రోగిన ఆలయ ప్రాంగణం

*నకిరేకల్, మే 31 ప్రభాతవార్త*

ఓం శ్రీ స్వామియే శరణం అయ్యప్ప అన్న నామస్మరణలతో నకిరేకల్ పట్టణమంతా మారుమోగింది. నియోజకవర్గకేంద్రంలోని సుప్రసిద్ధ శ్రీఅయ్యప్పస్వామి ఆలయ ప్రతిష్టాపన ఉత్సవాలను ఆలయకమిటీ వారు కన్నుల పండువగా నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్దఎత్తున భక్తులు ఈ మహోత్సవంలో పాల్గొని స్వామివారి సేవలో తరించారు. ఆలయ ప్రతిష్టాపన ఉత్సవాల్లో భాగంగా బుధవారం ఉదయం ప్రాత:కాల పూజ, ప్రతిష్టాహోమాలు, ఉదయం 8.12గంటల నుంచి చిత్తా నక్షత్రయుక్త మిధున లగ్న శుభ పుష్కరాంశ యందు యంత్ర ప్రతిష్టాపన, విగ్రహ ప్రతిష్టాపన, ధ్వజ సథ్థభం, నవగ్రహాల, కలశ ప్రతిష్ట, బింబకళన్యాసము, ప్రాణ ప్రతిష్ట, పూర్ణాహుతి, మహాదాశీర్వచనము కార్యక్రమాలను కన్నుల పండువగా నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం భక్తులకు మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. తిరిగి సాయంత్రం 6.30గంటలకు అయ్యప్ప భక్తుల కొరకు మహా పడి పూజ మహోత్సవాన్ని కన్నులపండువగా నిర్వహించి అనంతరం అల్పాహారం నిర్వహించారు. కాగా మూడు రోజులపాటు జరిగిన ఈ ఆలయ ప్రతిష్టాపన ఉత్సవాల్లో విశిష్ట అతిథిగా నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య హాజరయ్యారు. అదేవిధంగా మాజీ శాసనసభ్యులు వేముల వీరేశం, వేదాసు వెంకయ్య, కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి దైద రవీందర్, మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, శ్రీసాబాదకాల్వ సుధాకర్‌చార్(హరినారాయణ గురుస్వామి), ఆలయ పూజారి వావిలాల నాగఫణివర్మలతోపాటు పలువురు



ప్రజాప్రతినిధులు, అయ్యప్పభక్తులు పాల్గొన్నారు.

### ఫలించిన ఆలయ నిర్మాణ కమిటీ శ్రమ..పూర్తయిన అయ్యప్ప ఆలయం...

శ్రీహరిహరపుత్ర అయ్యప్పస్వామి దేవాలయ నిర్మాణానికి అయ్యప్పగుడి నిర్మాణ కమిటీ ఎంతో శ్రమించింది. భక్తులను సేకరించడం, విరాళాలను సేకరించడం, ఆలయాన్ని నిర్మాణంలో డిజైన్ల రూపకల్పన, వస్తువుల సేకరణ, సామగ్రి సేకరణ వంటి ఎన్నో కార్యక్రమాలను ఆలయ నిర్మాణ కమిటీ ఎంతో చాకచక్యంగా, భక్తిశ్రద్ధలతో చేపట్టి స్వామివారి కార్యక్రమాన్ని పూర్తి చేశారు. కాగా అయ్యప్ప గుడికి నిర్మాణ కమిటీకి గౌరవ సలహాదారులుగా నారి బక్కులు,పన్నాల రాఘవరెడ్డి, గౌరవాధ్యక్షులుగా బ్రహ్మదేవర రాంమోహన్,కొండ శ్రీనుగౌడ్,అధ్యక్షులుగా నూకల రఘునందన్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా వీరవెల్లి రఘునాథ్, రావిరాల మల్లయ్య, కనుకుంట్ల సంజీవరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా నారి రామచంద్రయ్య, కోశాధికారిగా గర్రె మురళి, సహాయ కార్యదర్శులుగా దేవరశెట్టి పెద్ద శ్రీనివాసులు,గుండా గోపిలతోపాటు కార్యవర్గ సభ్యులుగా రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, పాలవెల్లి విశాఖ,వార్త నల్లగొండ జిల్లా బ్యూరో చీఫ్



శేషరాజుపల్లి వీరస్వామి, తేలుకుంట్ల రాజు,చింతల యాదయ్య,నడికుడి వెంకటేశ్వర్లు, అబ్బగోని జయకృష్ణ, గోపిశెట్టి గిరిబాబు, గద్దపాటి సురేష్,ఆరాల వెంకటేశ్వర్లు,నారి రామచంద్రయ్య, పాలవెల్లి విశాఖ,పాదూరి వెంకట్‌రెడ్డి, రావిరాల జగదీష్‌స్వామి,ఎదుళ్ల రామకృష్ణారెడ్డి తదితరులు ఆలయ నిర్మాణానికి ఎంతో శ్రమించారు.

### ప్రజాప్రతినిధులకు, భక్తులకు ధన్యవాదాలు : చైర్మన్ రఘునందన్‌రెడ్డి

శ్రీహరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయ ప్రతిష్టాపన ఉత్సవాలకు విచ్చేసి స్వామి వారి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రజాప్రతినిధులకు, భక్తులకు, అయ్యప్పమాలధారలకు, వివిధ ఏర్పాట్లను సమీక్షించిన కమిటీ సభ్యులకు శ్రీహరిహరపుత్ర అయ్యప్పస్వామి దేవాలయ కమిటీ చైర్మన్ నూకల రఘునందన్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. మూడు రోజులపాటు జరిగిన శ్రీహరిహరపుత్ర అయ్యప్పస్వామి దేవాలయ ప్రతిష్టాపన కార్యక్రమానికి పెద్దఎత్తున భక్తులు హాజరై స్వామివారి సేవలో పాత్రులయ్యారన్నారు.

# మహిమాన్వితం....లక్ష్మీదేవమ్మ, మారెమ్మ ఆలయ క్షేత్రం

## నేటి నుండి ఐదు రోజుల పాటు ఉత్సవాలు

## 3న అమ్మవార్లు జల్దికి వెళ్లుట, రాత్రికి కళ్యాణోత్సవం

## గుండ్రాంపల్లికి భారీగా తరలిరానున్న భక్తులు







**చిట్యాల రూరల్, మే 31 ప్రభాతవార్త**

కోరిన కోరికలు తీర్చే దైవం. భక్తుల పాలిట కొంగు బంగారం శ్రీశ్రీశ్రీ ఆదిపరాశక్తి లక్ష్మీదేవమ్మ మారమ్మ అమ్మవార్లు. నల్లగొండ జిల్లా చిట్యాల మండలంలోని గు ండ్రాంపల్లి గ్రామంలోని ప్రసిద్ది చెందిన ఆలయంలో అమ్మవార్లు కొలువుదీరి నిత్యం పూజలందుకుంటున్నారు. సుమారు 200 ఏళ్ల చరిత్ర కలిగిన ఈ ఆలయంలో ప్రతి ఏటా అమ్మవారికి బోనాలు, ఐదేళ్లకొకసారి పండుగ, ఆదిపరాశక్తి లక్ష్మీదేవమ్మ అమ్మవారికి కళ్యాణం నిర్వహించడం ఆనవాయితీ. ఐదు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాలకు భక్తులు వేలాదిగా తరలివచ్చి మొక్కులు తీర్చుకుంటారు. ఈ ఆలయ క్షేత్రం ఎంతో మహిమాన్వితమని స్థానికులు చెబుతున్నారు. ఈ ఆలయంలో ముత్యాలమ్మ కూడా భక్తులకు దర్శనమిస్తుంది. ఉత్సవాలను కన్నుల పండుగగా నిర్వహించేందుకు కమిటీ సభ్యులు ఏర్పాట్లను పూర్తి చేశారు. ఆలయానికి రంగులు, విద్యుత్ దీపాలంకరణ, చలువ పందిళ్లు వేసి ప్రత్యేకంగా ముస్తాబు చేశారు.

### అమ్మవార్ల విశిష్టత ఎంతో...

గ్రామంలో కొలువుదీరిన అమ్మవార్లు అతివృష్టి, అనావృష్టి రాకుండా ప్రజలకు కష్టాలు, రోగాలు దరిచేరకుండా కాపాడేవారని పెద్దలు చెబుతున్నారు. కానీ ఓ సారి వర్షాలు పడకపోవడంతో గ్రామంలో కరువు ఏర్పడి పంటలు పండక గ్రామస్తులు అల్లాడిపోతున్నారట. నాడు ఈ ప్రాంతం నారాయణపురం సంస్థానంలో ఉండేది. మూడు నెలలకొకసారి రైతులు శిస్తులు కట్టేది. కరువు రావడంతో అప్పుడు కట్టలేదు. రాజభటులు వచ్చి రైతులకు గడువు ఇచ్చి వెళ్లారు. ఈ నేపథ్యంలో ఒక ఎరకలసాని చెప్పిన మాట ప్రకారం ప్రజలు విజయవాడ దుర గ్గమ్మకు ముడుపులు కట్టేందుకు ధాన్యాన్ని తీసుకుని వెళ్తారు. అలా కోపగించుకున్న స ంస్థానాధీశులు మాకు శిస్తు కట్టకుండా మొక్కులు చెల్లిస్తారా అని ఆగ్రహంతో ఆ ధాన్యాన్ని చెల్లా చెదురుగా పడేసి ప్రజలను చిత్రహింసలకు గురి చేస్తున్నారట. అలా దుర్గమ్మ చెల్లె మారెమ్మ గాలిరూపంలో భటులను తరుముతూ ఎడ్ల బండిపై వచ్చిందని చెబుతున్నారు. దుర్గామాత ఏడో రూపమైన లక్ష్మీదేవమ్మ అమ్మవారు చెల్లె మారెమ్మను వెతుక్కుంటూ గాయాలపాలైన ప్రజలను, రైతులను కాపాడుతూ మోక్షం కలిగిస్తూ బండిలో వస్తూ చెల్లెలి దగ్గరకు చేరుకుందట. మంత్ర విద్యలు తెలిసిన వారికి సంస్థానం రాజు నారాయణరెడ్డి విషయం తెలుపగా సకల శక్తులు కలిగిన అమ్మవార్లు ఇక్కడే ఉంటే ఎలాంటి ఇబ్బందులు, కరువు కాటకాలు ఏర్పడవని చెప్పిందట. అమ్మవారిని కోటలోకి తీసుకెళ్లి గుడి కట్టిస్తానని చెప్పగా అమ్మవారు గ్రామ పొలిమేరలోకి రాలేదు. అమ్మ వారు ప్రజలను, రైతులను రక్షించి గ్రామానికి క్షేమంగా పంపడానికి వచ్చిందని మాంత్రికుడు చెప్పాడు. ఇద్దరు అక్కాచెల్లెళ్లు వెళదాం అనుకుంటుండగా ఇక్కడే ఉండాలని ప్రజలందరూ కోరారు. అమ్మవార్లు ఈ ప్రాంతంలో అడుగు పెట్టగానే గ్రామస్తుల ఆరోగ్యం బాగుపడడం, ఎండిన చెట్లు చిగురించడం, ఊరు సస్యశ్యామలమై అంతా కొత్తదనం కనిపించిందంట. ఈ నేపథ్యంలో ఒకరు అమ్మవారి పూనకంతో నేను ఇక్కడే ఉంటాను అయిదేళ్లకొకసారి పండుగ, ఏడాదికొకసారి బోనాలు పెడితే ఎలాంటి దుష్టశక్తులు రాకుండా, గ్రామానికి కరువు కాటకాలు రాకుండా చూస్తానని చెప్పినట్లు గ్రామస్తులు విశ్వసిస్తారు. అదే విధంగా అమ్మవార్లను శిలలుగా భావించి కుంకుమ, పసుపుతో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. కొన్నేళ్లకు అమ్మవార్ల ప్రతిమలను ఏర్పాటు చేశారు. లక్ష్మీదేవమ్మ పులి వాహనం మీద గ్రామ పొలిమేరల చుట్టూ తిరుగుతూ దుష్టశక్తులను పారద్రోలి ప్రజలను కంటికి రెప్పలా కాపాడుతుందట. అలా రాక్షసులను చంపి రక్తంతో తడిసిన అమ్మవార్ల ప్రతిమను ఐదేళ్లకొకసారి పండుగలో భాగంగా గ్రామ శివారులోని రేగుబావి వద్దకు తీసుకెళ్లి గంగా జలంతో విగ్రహాలను శుద్ధి చేసి ఆభరణాలతో అందంగా అలంకరించుకుని ఊరేగింపుగా వేలాది మంది ప్రజల మధ్య అమ్మవార్లను గ్రామ చావడి వద్దనున్న కళ్యాణ మండపంలో పెట్టి భక్తులు మొక్కులు తీర్చుకుంటారు. ఆ సంస్థానం చివరి రాజైన పాపిరెడ్డికి ముగ్గురు భార్యలున్నా సంతానం కలగకపోవడంతో అమ్మవారికి ముడుపు కట్టడంతో సంతాన ప్రాప్తి కలుగుతుంది. ఆ విధంగా ఐదేళ్లకు ఒకసారి పండుగను ఘనంగా జరుపుకోవడం ఆనవాయితీకి కొనసాగుతుంది. ఈ జాతరలో కుంభం తంతు ప్రధానం.

### ఉత్సవాల కార్యక్రమాలు సాగేదిలా....

నేడు గురువారం రోజున ఉదయం గణపతి పూజతో ప్రారంభమై స్వస్తివాచనము, వాస్తు యోగిని, నవగ్రహ, సర్వతోభద్ర క్షేత్ర పాలకులకు పూజలు, యాగశాల ప్రవేశం, రుత్విగరణం, దీక్షాదారణ, అభిషేకంతో పాటు ప్రదోషకాల పూజలు, అనుష్టానములు, మంగళహారతులు, మంత్రపుష్పముల అనంతరం తీర్థప్రసాదాల వితరణ, 2వ తేదీ బొ డ్రాయి, అమ్మవార్లు, పోతురాజు విగ్రహాలకు పంచామృత పస్నానాలు, కూష్మాండ బలిప్రధానం, సాయంత్రం లక్ష్మీదేవమ్మ మారెమ్మ అమ్మవార్లకు శాస్త్రోక ్తంగా మైలలు తీయబడును. 3వ తేదీన అమ్మవార్లు జల్దికి రేగులబావి వద్దకు వెళ్లడం, మద్యాహ్నం గ్రామ చావడిలోని కళ్యాణ మండపం వద్ద అమ్మవార్లకు ఒడి బియ్యం పోయుట. రాత్రికి అమ్మవార్లను గర్భగుడికి తీసుకెళ్లి లక్ష్మీదేవమ్మ అమ్మవారికి కల్యాణం నిర్వహించబడును. 4వ తేదీన గ్రామ పొలిమేరల చుట్టూ బలి చల్లుట. 5వ తేదీన రాత్రి లక్ష్మీదేవమ్మ అమ్మవారి నాగవెల్లి మహోత ్సవం జరుపబడును.

### భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు: రత్నం పుష్ప నర్సింహ, గ్రామ సర్పంచ్

ఐదు రోజుల పాటు జరగనున్న కళ్యాణ మహోత్సవాలకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేశాం. ఉత్సవాల ఏర్పాట్లపై నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఇప్పటికే అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు కల్పిస్తున్నాం. రంగులు, విద్యుత్ దీపాల ఏర్పాటుతో చలువ పందిళ్లు, తాగు నీటి వసతి ఏర్పాటు చేశాం. వివిధ ప్రాంతాల నుండి వేలాది మంది భక్తులు ఈ ఉత్సవాలకు తరలిరానున్నారు.

# ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి : ఎమ్మెల్యే రవీంద్రకుమార్



**చింతపల్లి, 31మే, ప్రభాతవార్త:**

ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని దేవరకొండ శాసన సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. బుధవారం చింతపల్లి మండలం వింజమూరు వద్ద శ్రీ కలియుగ హరిహర క్షేత్రం దేవాలయంలో విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు. ప్రజలందరూ సుఖ శాంతులతో ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ కమిటి సభ్యులు ఎమ్మెల్యే రవీంద్రకుమార్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్‌రెడ్డి, కుంభం శ్రీశైలం గౌడ్, సర్పంచ్ రాటకొండ రుద్రమదేవి నరేంద్రప్రసాద్, పొగాకు శ్రీశైలం, పకిరా, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# గణనీయమైన అభివృద్ధి చెందిన సూర్యాపేట మున్సిపాలిటీ



**ప్రభాతవార్త, సూర్యాపేట :** సూర్యాపేట మున్సిపాలిటీ అనతి కాలంలోనే గణనీయమైన అభివృద్ధి సాధించిందని మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ అన్నారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జరిగిన కౌన్సిల్ సాధారణ సమావేశానికి ఆమె అధ్యక్షత వహించి మాట్లాడారు. మంత్రి జగదీశ్వర్‌రెడ్డి కృషి సహకారంతో సూర్యాపేట పట్టణంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. ఇంకా చేపట్టాల్సిన కార్యక్రమాలు ఉన్నాయన్నారు. పలువురు కౌన్సిలర్లు వార్డుల్లో నెలకొన్న సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చారు. 3వ వార్డు కౌన్సిలర్ దారావత్ రవి మాట్లాడుతూ నీటి సరఫరా సమస్యను పరిష్కరించాలన్నారు. 34వ వార్డు కౌన్సిలర్ విక్రమ్ మాట్లాడుతూ అండర్ గ్రౌండ్ డ్రైనేజి నిర్మాణ మరమ్మత్తులు జరిపించాలన్నారు. పలు సమస్యలపై సమావేశంలో చర్చించారు. కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ బైరు శైలేందర్ మాట్లాడుతూ 37వ వార్డులో డ్రైనేజిలో చెత్త తొలగించడం లేదని, కుక్కల బెడదను నివారిం చాలని డిమాండ్ చేశా రు. వాదోపవాదాలు జరిగిన నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు సమావేశాన్ని బహిష్కరించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ మాట్లాడుతూ సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని, మొక్కల కొనుగోలు, పట్టణ సుందరీకరణ పేరుతో అవకతవకలు చోటుచేసుకున్నాయని సమావేశాన్ని బహిష్కరించిన అనంతరం విలేకరులతో మాట్లాడారు. సభ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలన్నీ పరిష్కరిస్తామని చైర్‌పర ్సన్ అన్నపూర్ణ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ రామానుజులరెడ్డి, వైస్ చైర్మన్ పుట్టా కిషోర్, ఈఈ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# దశాబ్ది ఉత్సవాలను పండుగ వాతావరణంలో నిర్వహించాలి

## -మిర్యాలగూడ ఎమ్మెల్యే భాస్కర్‌రావు

*మిర్యాలగూడ క్రైం, మే 31 ప్రభాతవార్త*

ఈనెల 2 నుండి 22 వరకు నిర్వహించ తలపెట్టిన తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. బుధవారం ఆర్డీఓ చెన్నయ్య అధ్యక్షతన స్థానిక ఎంవిఆర్ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన నియోజకవర్గస్థాయి ప్రజాప్రతినిధులు, అధికారుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ 21 రోజుల పాటు జరిగే ఉత్సవాలను అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని కోరారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు విద్యుత్ దీపాలు అలంకరించి జూన్ 2న జాతీయ పతాక ఆవిష్కరణ చేసి అమరవీరులకు నివాళులర్పించాలన్నారు. 3న రైతు, 4న సురక్ష, 5న విద్యుత్ విజయోత్సవం, 6న పారిశ్రామిక ప్రగతి, 7న సాగు నీటి, 8న ఊరూరా చెరువుల పండుగ, 9న సంక్షేమ సంబరాలు తదితరాలను వరుసగా 22 వరకు ఘనంగా జరపాలని కోరారు. ఆయా రంగాల్లో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్లెక్సీల రూపంలో ముద్రించి విస్తృత ప్రచారం చేయాలన్నారు. 24 గంటలు విద్యుత్ సరఫరా కల్పించడంతో పాటు దామరచర్ల మండలంలోని వీర్లపాలెం గ్రామంలో రెండు యూనిట్లు ప్రారంభించేందుకు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆగ్రోస్ కార్పోరేషన్ ఛైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ తిరునగరు భార్గవ్, వైస్‌ఛైర్మన్ కుర్రా కోటేశ్వర్‌రావు, జడ్‌పికో-ఆప్షన్ సభ్యులు మోసిన్‌అలీ, డిసిఎంఎస్ వైస్‌ఛైర్మన్





నారాయణరెడ్డి, ఎంపిపిలు నూకల సరళహన్మంతరెడ్డి, మిర్యాలగూడ ఎడిఎ పోరెడ్డి నాగమణి, డిప్యూటి డిఎంహెచ్ఓ డాక్టర్ రవి, విద్యుత్ డిఇ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ రవీందర్‌సాగర్, తహశీల్దార్ అనిల్‌కుమార్, ఎంపిడిఓలు గార్లపాటి జ్యోతిలక్ష్మి, జానయ్య, డిఎల్ఓ ప్రతాప్‌నాయక్, ఎంపిడిఓ కార్యాలయ సూపరింటెండెంట్ పి.కరుణాకర్‌రావు, పోలీస్ అధికారులు, నియోజకవర్గ పరిధిలోని వివిధ మండలాల సర్పంచులు, ఎంపిటిసిలు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సోమారం గ్రామంలో పోచమ్మ విగ్రహ ఊరేగింపు

*రాజాపేట ప్రభాతవార్త:*



మండలంలోని సోమారం గ్రామంలోని పోచమ్మ నూతన గుడి ప్రారంభోత్సవంలో భాగంగా అమ్మవారిని గ్రామంలో బుధవారం ఊరేగింపుగా తీసుకువెళ్లగా గ్రామప్రజలు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామప్రజల సహకారంతో నూతనంగా నిర్మించినటువంటి గుడిలో ప్రతిష్టాపన చేసి అమ్మవారికి ధూప దీప నైవేద్యాలు సమర్పించి, మొక్కులు చెల్లించారు. ఈ కార్యక్రమంలో ఆలయం నిర్మాణ, విగ్రహాల దాతలు, గ్రామప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# దేశానికే ఆదర్శంగా నిలుస్తున్న తెలంగాణ రాష్ట్ర

**-ప్రజా సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట**

**-సంక్షేమ పథకాలు అందిస్తూ ప్రజలకు అండగా తెలంగాణ ప్రభుత్వం**

**-పోచంపల్లి ఆత్మీ సమ్మేళన కార్యక్రమంలో పాల్గొన్న**

**-యాదాద్రి భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి**

*భూధాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త :*

ప్రజా సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని యాదాద్రి భువనగిరి ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి అన్నారు. భువనగిరి నియోజకవర్గం భూధాన్‌పోచంపల్లి మున్సిపాలిటీలో బాలాజీ ఫంక్షన్‌హాల్‌లో పోచంపల్లి మన్సిపాలిటీ 13 వార్డుల కార్యకర్తలు మెహర్‌నగర్‌లో జలాల్పురం, భీమనపల్లి, అంతమ్మగూడెం, దోతిగూడెం, జిబ్లక్ పెళ్ళి, దంతూరు, కనుముక్కుల, వంకమామిడి, ధర్మారెడ్డిపల్లి, శివారెడ్డిగూడెం గ్రామాల కార్యకర్తలతో ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా యాదాద్రి భువనగిరి ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. రాష్ట్రంలో వయో వృద్ధులకు రూ.2వేల పెన్షన్ ఇస్తున్న పెద్దకొడుకుగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం కేసిఆర్ అని అభివర్ణించారు. తెలంగాణ రాష్ట్రంలో అవలంభిస్తున్న సంక్షేమ పథకాలు, మిషన్ భగీరథ చెరువుల సుందరీకరణ అక్కడితో ఆగకుండా కంటి వెలుగు ఒక గొప్ప కార్యక్రమాన్ని తీసుకొచ్చిన మహనీయుడు ముఖ్యమంత్రి కేసిఆర్ అని అన్నారు. యాదాద్రి నియోజకవర్గంలో అనేక సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయని



మరొకసారి టీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తే నియోజకవర్గంలో మరింత అభివృద్ధి జరుగుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కేసిఆర్‌తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని, పేద ప్రజల కోసం రాష్ట్రం అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత కేసిఆర్‌కే దక్కుతుందని చేనేత కార్మికుల కోసం చేనేత భీమా కూడా తీసుకురావడం జరిగిందని గుర్తుచేశారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం పార్టీ నాయకులు, కార్యకర్తలు సమిష్టే కలిసి పనిచేస్తే నియోజకవర్గంలో గెలుపు మనదే అవుతుందని పార్టీలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు గుర్తింపు లబిస్తుందన్నారు. ప్రజాసంక్షేమ అభివృద్ధి బీఆర్ఎస్ పార్టీకే సాధ్యమవుతుందని అన్నారు. ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి భారీ ఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రసవత్తరంగా సాగిన మీడియా క్రికెట్ టోర్నమెంట్

**-ప్రింట్ మీడియా క్రికెట్ టీంపై ఎల్రక్టానిక్ మీడియా క్రికెట్ టీం విజయం**

**-టాస్ వేసి పోటీలు నిర్వహించిన అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి**

*భువనగిరి ప్రభాతవార్త:*





తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని యాదాద్రి భువనగిరి జిల్లా ప్రింట్ మీడియా ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల మధ్య క్రికెట్ మ్యాచ్ రసవత్తరంగా ఉత్కంఠ భరితంగా జరిగింది. రెండు జట్లు పోటాపోటిగా పరుగులు సాధించి విజయం కోసం పోటీపడ్డారు. చివరకు ఎలక్ట్రానిక్ మీడియా ప్రింట్ మీడియాపై విజయం సాధించింది. ప్రింట్ మీడియా సభ్యులు విజయం కోసం పోరాడి ఓటమి చెందారు. ఈ పోటీలను జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి టాస్ వేసి ప్రారంభించారు. ప్రింట్ మీడియా నుండి వార్త దినపత్రిక జిల్లా స్టాఫ్ రిపోర్టర్ సొల్లేటి గోవర్ధన చారి, ఆంధ్రజ్యోతి స్టాఫ్ రిపోర్టర్ రవి, ఆంధ్రప్రభ స్టాఫ్ రిపోర్టర్ ఉపేందర్‌రెడ్డి, నమస్తే తెలంగాణ స్టాఫ్ రిపోర్టర్ శ్రీకాంత్, నవ తెలంగాణ స్టాఫ్ రిపోర్టర్ కొలుపుల వివేక్ రిపోర్టర్లు, ఫోటో గ్రాఫర్లు నమస్తే తెలంగాణ చంద్రం మహేష్‌రాజు, శివ, ఫనిందర్, అభిషేక్‌లు ఉన్నారు. ఎలక్ట్రానిక్ మీడియా టీం సభ్యులు ఏపీ 24 న్యూస్ ఛానల్ రిపోర్టర్ నాగరాజు, ఐ న్యూస్ రిపోర్టర్ మల్లేష్, టీవీ టెన్ న్యూస్ రిపోర్టర్ బుగ్గ శ్రీనివాస్, మహా న్యూస్ రిపోర్టర్ ఆరే కుమార్, స్టార్ నైన్ న్యూస్ రిపోర్టర్ మమ్మద్ ఇసాక్, యూనిస్ రిపోర్టర్ బొడియే దిలీప్ గౌడ్, బీ6 న్యూస్ రిపోర్టర్ పల్లెర్ల కుమార్, సిక్స్ టివి రిపోర్టర్ బొల్లేపల్లి కిషన్, ఫోర్ సైట్ న్యూస్ రిపోర్టర్ చరణ్, సాక్షి రిపోర్టర్ మెరుగు అనిల్‌కుమార్, ఇండియా నౌ ఛానల్ రిపోర్టర్ ఉదయ్‌కుమార్‌రెడ్డిలు తదితరులు పాల్గొన్నారు

# మాట ప్రకారం పేదవాని సొంత ఇంటి కలను నెరవేర్చిన బీర్ల ఐలయ్య

## -అధికారం ఉన్నా, లేకున్నా తమ ఫౌండేషన్ సేవలు కొనసాగుతాయి: బీర్ల ఐలయ్య

*ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:*

ప్రజా సమస్యలను అడిగి తెలుసుకునేందుకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పిలుపు మేరకు గత జూన్ నెలలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బీర్ల ఐలయ్య చేపట్టిన హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా ఆత్మకూరు(ఎం) మండల పాదయాత్రలో కొరటికల్ గ్రామంలో కుమ్మరికుంట్ల మల్లయ్య కుటుంబ పూరి గుడిసెలో భోజనం చేస్తూ వారి దీన పరిస్థితిని అడిగి తెలుసుకొని వారి సొంతి ఇంటి నిర్మాణానికి సహకరిస్తానని భరోసా ఇచ్చి, బుధవారం వారి గృహ ప్రవేశంలో పాల్గొని, వారి ఆనందాన్ని పంచుకున్నారు. అనంతరం కొరటికల్ ఇప్పళ్ల మదిరే, లింగరాజు పల్లి గ్రామంలో బీర్ల ఫౌండేషన్ సహకారంతో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించి, వాటర్ క్యాన్లను పంపిణీ చేశారు. కాగా వారి సేవలకు ఆకర్షితులు అయ్యివచ్చిన నల్ల ముత్యంరెడ్డి, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, పీసరి వీరా రెడ్డి, నాగుల రామ కృష్ణయ్య తదితరులకు పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్, జెడ్పిటిసి కొడిత్యాల నరేందర్ గుప్తా, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, పాక్స్ ఛైర్మన్ జిల్లాల శేఖర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కందడి అనంతరెడ్డి,



వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్ధుఉల, సర్పంచుల ఫోరం అధ్యక్షులు జన్నాయికోడే నగేష్, లింగరాజుపల్లి సర్పంచ్ ఎర్ర గీతా విఠల్ రెడ్డి, పల్లేపహాడ్ సర్పంచ్ సుబ్బారు వెంకన్న, సింగిల్ విండో డైరెక్టర్ ఎగ్గిడి యాదగిరి, బొడిగే వెంకటయ్య, మండల కో ఆప్షన్ మెంబర్ యూసుఫ్, కొరటికల్ గ్రామ శాఖ అధ్యక్షులు మిమిడి నర్సిరెడ్డి, లింగరాజుపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు ఎర్ర రాజిరెడ్డి, ఆత్మకూరు గ్రామ శాఖ అధ్యక్షులు పోతగాని మల్లేశం, బీర్ల ఫౌండేషన్ ఇంచార్జి బత్తిని ఉప్పలయ్య, నాయకులు బాశబోయిన పాపయ్య, కట్టేకొల హన్మంతు గౌడ్, నాగం లక్ష్మా రెడ్డి, ఎద్దు వెంకటేశ్వర్లు, ఎనూతల నగేష్, ఎర్ర సంజీవరెడ్డి, తిరుమల రెడ్డి, లింగా రెడ్డి, బుచ్చిరెడ్డి, కందడి దశరథ రెడ్డి, పెద్ది లక్ష్మయ్య, ఎలగందుల శ్రీను, వెల్మకన్య స్వామి తదితరులు పాల్గొన్నారు.

# బిసి జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలి



మర్రిగూడ, మే 31 ప్రభాతవార్త

దేశ జనాభాలో బీసీల జనాభా దామాషా ప్రకారం బిసిలకు రిజర్వేషన్లు కల్పించాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఈదులకంటి కాంప్లెక్స్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశ జనాభాలో బిసిలు 60 శాతం ఉంటే కేవలం 27 శాతం మాత్రమే రిజర్వేషన్లు కల్పిస్తున్నారని, జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించకపోవడానికి కారణమైన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై బీసీల కుల గణాంకాలు జరిపి జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లను కల్పించి రాజ్యాంగ బద్దంగా అమలుపరిచే విధంగా ఒత్తిడి తేవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం బీసీలకు సంపూర్ణమైనటువంటి రిజర్వేషన్లు కల్పించి ఉద్యోగాల్లో, రాజకీయాల్లో రిజర్వేషన్లు అమలు పరిచాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం దేశంలో అన్ని వర్గాలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు ఉంటే కేవలం బిసిలకు మాత్రమే జనాభా ప్రకారం రిజర్వేషన్లు కల్పించకపోవడం సిగ్గుచేటన్నారు. జనాభా ప్రకారం బిసిలకు రిజర్వేషన్లు కల్పించాలని లేని పక్షంలో దేశవ్యాప్తంగా బీసీలంతా ఏకమై మరో మండలి ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం దేశం మొత్తం జనాభాలో అగ్రవర్ణాలు 7.5 శాతం ఉంటే వారికి 10 శాతం రిజర్వేషన్లు ఏ విధంగా కల్పిస్తున్నారని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ సమావేశంలో మండల బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు చెరుకు శ్రీరాములుగౌడ్, నియోజకవర్గ అధ్యక్షుడు వడ్డేపల్లి గోపాల్‌గౌడ్, అఖిల భారత గౌడ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు బోయపల్లి శేఖర్‌గౌడ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కుక్కడపు ముత్యాలుగౌడ్, మండల గౌడ సంఘం అధ్యక్షుడు పందుల రాములుగౌడ్, బిసి సంఘం నాయకులు ఈదులకంటి లింగంగౌడ్, గునిగంటి వెంకటేష్‌గౌడ్, వెంకటంపేట బాలయ్య, పగడాల లింగయ్య, బట్టు వెంకన్న, కొంపల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# గీతన్న భీమా దరఖాస్తు గడువు పొడిగించాలి

పెన్‌పహాడ్, మే 31, ప్రభాతవార్త:



గీతా కార్మికులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న గీతన్న బీమా కొరకు ధరఖాస్తు గడువును పొడిగించాలని తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మడ్డి అంజిబాబు కోరారు. బుధవారం మండల కేంద్రంలో విలేకర్లతో మాట్లాడుతూ గీతన్న బీమా కొరకు రాష్ట్ర ఎక్సైజ్ కమిషనర్ మే 25వ తేదీ నుండి గీతా కార్మికుల వివరాలు సేకరించి 30వ తేదీ వరకు పంపాలని ఎక్సైజ్ జిల్లా కార్యాలయాలకు సర్క్యులర్ ద్వారా సేకరించవలసిన భాద్యత ఎక్సైజ్ అధికారులదని దీనికి గీత కార్మికులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని 20 రోజులు ముందే ఈ పథకం యొక్క వివరాలను ఎక్సైజ్ శాఖ అధికారులు సొసైటీ అధ్యక్షులు చెప్పినట్లయితే సేకరించి ఇచ్చే వాళ్లని వివరించకపోవంతో అవగాహన కలగలేదని ఎక్సైజ్ శాఖ ఉన్నతాదికారులు ప్రతి గ్రామం తిరిగి గౌడ గీత కార్మికులకు గీతన్న బీమా పథకం పట్ల అవగాహన కల్పించి బీమా దరఖాస్తుకు కావలసిన పత్రాలను తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అద్యక్షులు సైదులు, ఉపాధ్యక్షులు అబ్బగాని కాశయ్య, బో సైదులు, బో పరిశ్రమలు శనగాని రాంబాబు, గోనుగుంట్ల సైదులు, తదితరులు పాల్గొన్నారు.

# చేపల పెంపక క్షేత్రంలో చేపలు మృతి

మోతె, మే 31, ప్రభాతవార్త:



అనుమానస్పద స్థితిలో చేపల పెంపక క్షేత్రంలో చేపలు మృతి చెందిన సంఘటన మండల పరిదిలోని మామిళ్లగూడెంలో మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం మామిళ్లగూడెం సర్పంచ్ చెరుపల్లి యల్లయ్య చేపల పెంపక క్షేత్రంలో అనుమానస్పద స్థితిలో టన్నుల కొద్ది చేపలు మృతి చెందాయి. ఒక్కసారే అన్ని చేపలు మృతి చెందడంతో ఏదైనా విషప్రయోగం జరిగి ఉంటుందని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. సుమారు ఐదు లక్షలు మేర నష్టం వాటిలిందని బాదితులు తెలిపారు. జరిగిన సంఘటనపై బాదితులు స్థానిక పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు.

# దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలి

తిరుమలగిరి/31 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకోని జూన్ 2 నుండి 22 వరకు దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని మండల తహసీల్దార్ వై.శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజు గ్రామపంచాయతీలో జాతీయ జెండాను ఎగురవేయాలని సూచించారు. గడిచిన తొమ్మిదేళ్లలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మెన్ మామిడి తేజస్విని, ఎంపిడిఓ రేఖల లక్ష్మయ్య, ఎంపిఓ సుధాకర్,



వ్యవసాయ అధికారి సౌమ్య శృతి, వైద్య అధికారి డా.వెంకన్న, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# రీచ్ హాస్పిటల్ అధ్వర్యంలో..ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం

మిర్యాలగూడ రూరల్, మే 31 ప్రభాతవార్త

పొగాకు పలు రకాలుగా శరీరంలోకి వ్యాపిస్తుందని, దీని కారణంగా ప్రాణాంతకమైన వ్యాధులు వాపిస్తాయని ప్రముఖ ఊపిరితిత్తుల వ్యాధుల వైద్యులు డాక్టర్ విజయేందర్ అన్నారు. ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా స్థానిక అపోలో రీచ్ హాస్పిటల్ అధ్వర్యంలో బుధవారం ర్యాలీగా బయలుదేరి రాజీవ్‌చౌక్ వద్ద పొగాకు ఉత్పత్తులైన బీడి, సిగరేట్, చుట్ట, తంబాకు, గుట్కా, పాన్ మసాలా, జర్దా ప్యాకెట్లను తగలబెట్టి పొగాకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పొగాకు ఉండే నికోటిన్ అనే రసాయనం ఉత్పత్తి అయి ఈడోపేమన్ అనేది అనందాన్ని అహ్లాదాన్ని కలుగుజేస్తుందని, అనందం కోసం మళ్లీ మళ్లీ పొగాకు ఉత్పత్తులను సేవించాలని మనసు వ్యక్తిపై ప్రభావితం చేస్తుందన్నారు. తమ అపోలో రీచ్ హాస్పిటల్‌లో నేటి నుండి



మూడు రోజుల పాటు పొగాకు మానిపించడానికి కౌన్సిలింగ్ ఇవ్వడంతో పాటు చాతి ఎక్స్‌రే, పిఎఫ్‌టి, సిబిపి పరీక్షలు పల్మనాలజిస్ట్ అధ్వర్యంలో నిర్వహిస్తారని ఈ అవకాశాన్ని పొగాకు బాధితులు వినియోగించుకోవాని డాక్టర్ విజయేందర్ సూచించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ నర్సింగ్ ఇంచార్జి బేసిల్, ఎగ్జిక్యూటివ్ కోల నాగరాజు, మార్కెటింగ్ ప్రతినిధులు సుమాన్, రవీందర్, హరీష్, అసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డ్రమ్ సీడర్ వినియోగంపై అవగాహన ..వెదజల్లే పద్దతితో అధిక దిగుబడులు

త్రిపురారం,31మే,ప్రభాతవార్త:



రైతులు వరి విత్తనాలను నేరుగా వెదజల్లే పద్దతులను అవలంభించి సమయాన్ని ,డబ్బును ఆదా చేసుకోవడంతో పాటు అధిక దిగుబడులు పొందవచ్చని కంపసాగర్ కృషి విజ్ఞాన కేంద్రం కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ ఎస్. శ్రీనివాస్‌రావు అన్నారు. బుధవారం వరి విత్తనాలు నేరుగా వెదజల్లే పద్దతులు,డ్రం సీడర్ వినియోగం ,భూసార పరీక్షలు కూలీల కొరత నివారణ, నీటి ఆదాపై రైతులకు అవగాహన కల్పించారు. శాస్త్రవేత్త డాక్టర్ కె. చంద్రశేఖర్ మాట్లాడుతూ ఈ విధానంలో భూసార పరీక్షలు, ఎరువుల యాజమాన్య పద్దతులపై రైతులకు వివరించారు. శాస్త్రవేత్త రాములమ్మ మాట్లాడుతూ చీడపీడల నివారణ, వాతావరణ మార్పులపై ముందుగా సమాచారం ఇచ్చి కొత్త యాప్‌ల వినియోగంపై వివరించారు. అనంతరం రైతులకు క్షేత్రస్థాయిలో యాంత్రికరణ వినియోగం, ఈ పద్దతిలో సాగు చేసిన రైతుల అనుభవాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త పల్లవి, అన్నారం పాక్స్ చైర్మన్ అంబటి వెంకట్‌రెడ్డి, రైతులు గుండ్లపల్లి వెంకట్ రెడ్డి, కర్రావుల శ్రీనివాస్ ,బుస్సా భీమయ్య, మోహన్‌లాల్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# బహుజనులకు రాజ్యాధికారం వచ్చే వరకు పోరాటాన్ని నడిపించాలి

తుంగతుర్తి 31 ప్రభాతవార్త

బహుజనులకు రాజ్యాధికారం వచ్చేంత వరకు పోరాటం నడిపించాలని అప్పుడే మారోజు వీరన్నకు నిజమైన రాజకీయ నివాళులర్పించిన వారైతామని బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంప్రభు, సామాజిక తెలంగాణ మహాసభ అధ్యక్షులు కొత్తగట్టు మల్లయ్య అన్నారు. బుధవారం మండల పరిధిలోని కరివిరాల కొత్తగూగడెం గ్రామం వద్ద మారోజు వీరన్న 24వ వర్ధంతిని పురస్కరించుకోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. వర్గకుల పోరాటంతో జనాన్ని రాజకీయ చైతన్యం తీసుకవచ్చిన సిద్ధాంతకర్త కామ్రేడ్ మారోజు వీరన్న అన్నారు. మా వాడలో మా రాజ్యం, జనాభా నిష్పత్తి ప్రకారం చట్టసభలలో అన్ని సీట్లు కావాలని మారోజు వీరన్న పేరును సూర్యాపేట జిల్లాకు పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపియుఎస్ఐ దళిత బహుజన శ్రామిక విముక్తి జిల్లా



ప్రధాన కార్యదర్శి మట్టపల్లి లింగయ్య, పూసపల్లి భిక్షం, యాదయ్య, సత్యం, యాదగిరి, మల్లయ్య, శ్రీనివాస్, రాజేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# విగ్రహాలకు ధ్వజస్తంబానికి ఘనంగా జలాభిషేకం

## రెండవ రోజు కొనసాగిన భక్తి భావం

*పెన్‌పహాడ్, మే 31, ప్రభాతవార్త:*



మండల పరిధిలోని దూపహాడ్ గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామచంద్ర స్వామి దుర్గా భవాని మహేశ్వరి విగ్రహాల ప్రతిష్ట మూడు రోజుల మహోత్సవాల్లో భాగంగా బుధవారం రెండవ రోజు విగ్రహాలకు, ధ్వజస్థంబానికి మహిళలు, భక్తులు జలాభిషేకాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా బాజా భజంత్రిల నడుమ మేళాతలలతో విగ్రహాలను ఘనంగా గ్రామ పురవీదుల్లో ఊరేగింపు నిర్వహించి అనంతరం విగ్రహాలకు, ధ్వజస్తంబానికి గోవుపాలు, నెయ్యి, పన్నీరు, పలుసు, కుంకుమలతో పంచామృత అభిషేకం గావించారు. తధానంతరం జల అబిషేకం నిర్వహించగా నేడు శ్రీమాన్ బొర్రా వాసుదేవా చార్యులు, ముత్తారం, ఇరువంటి రామయ్య, చంద్రయ్య, హరిప్రసాద్‌శర్మలు, వేద పండితుల బృందం చేత నేడు ఉదయం ఎనిమిది గంటల పది నిమిషాల శుభ మహూర్తన ధ్వజస్తంబం ప్రతిస్టాపన ఉంటుందని దేవాలయ నిర్మాణకర్త, స్తానిక సర్పంచ్ బిట్టు నాగేశ్వరరావు తెలిపారు. ఈ మహోత్సవాలకు రియల్ ఎస్టేట్ వ్యాపార వేత్త గార్లపాటి రవీందర్‌రెడ్డి, ఉదయశ్రీ, దంపతులు పాల్గొన్ని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు, మలోదరణ స్వాములు, గ్రామ ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా అధ్యక్షురాలిగా లలిత

*మిర్యాలగూడ రూరల్, మే 31 ప్రభాతవార్త*

మిర్యాలగూడ నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేయాలని మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి అన్నారు. బుధవారం నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలిగా లలితను నియమిస్తూ జిల్లా అధ్యక్షురాలు ఇచ్చిన నియామక పత్రాన్ని జానారెడ్డి చేతుల మీదుగా అందజేశారు. అనంతరం అయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి రావడం ద్వారానే అభివృద్ది సంక్షేమం సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు కృష్ణయ్య, నాయకులు అలుగుబెల్లి అమరేందర్‌రెడ్డి, పొదిల వెంకన్నయాదవ్, సలీం, ఇమ్రాన్, వెంకట్‌రెడ్డి, సోమయ్య, పద్మ, పరమేశ్వరి పాల్గొన్నారు.



## పిల్లలతో క్రీడ వినోదాన్ని పంచుకున్న మంత్రి

*పెన్‌పహాడ్, మే 31, ప్రభాతవార్త:*



ఎప్పుడు అభివృద్ధి పై ద్రిష్టి సారించి ప్రజల మధ్యలో ఉండే రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి స్థానిక ఎంఎల్‌ఏ గుంటకండ్ల జగదీష్‌రెడ్డి బుధవారం మండల పరిధిలోని నాగులపహాడ్ గ్రామంలో ని ర్వహించే శుభాకార్యానికి విచ్చే సిన సందర్భంగా పిల్లలతో ఆడి వారిలో వినోదాన్ని ప ంచుకున్నారు. చిన్నపిల్లాడిలా మారిపోయి వారితో కలిసి సరదాగా టెన్నిస్ ఆట ఆడుకున్నారు. వేసవి కాలంలో చిన్నారుల్లో క్రీడా స్పూర్తి పెంచేందుకు క్రీడాకారుడిగా మారారు. క్రీడాకారులు అడిగిన వెంటనే కిట్లను, క్రీడా సామాగ్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నెమ్మాది బిక్షం, తదితరులు పాల్గొన్నారు.

# మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తా: ఎమ్మెల్యే పైళ్ల

*వలిగొండ ప్రభాతవార్త:*



వలిగొండ మండలాన్ని అన్ని అంగులాలతో ప్రతి గ్రామంలో అన్ని మౌళిక వసతులు కల్పించి అభివృద్ధి పరుస్తానని భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని దాసిరెడ్డిగూడెంలో ఎస్సీ కమ్యూనిటి హాల్, గ్రామపంచాయతీ నూతన భవనాన్ని ప్రారంభించారు. అనంతరం అసంపూర్తిగా ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజి పనులను ప్రారంభించారు. అదేవిధంగా మండలంలోని నాతాళ్లగూడెంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. గ్రామంలో 40 లక్షలతో నిర్మించతలపెట్టిన సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన చేశారు. పాఠశాల ప్రహరీగోడ నిర్మాణ పనులను ప్రారంభించి మాట్లాడుతూ.. మండలంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పరుస్తానని, ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో ప్రజల అవసరాని తీర్చుతానాని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్‌రాజు, జెడ్పిటిసి నాకిటి పద్మ అనతరెడ్డి, సర్పంచ్‌లు కొమిరెల్లి సరిత సంజీవరెడ్డి, ఉలిపె మల్లేశం, ఎంపీటీసీలు మల్లేశం, మోడె నర్సింహ, బీఆర్ఎస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు తుమ్మల వెంకట్‌రెడ్డి, ఎమ్మె లింగస్వామి, నాయకులు పైళ్ల రాజవర్ధన్‌రెడ్డి, గూడూరు శ్రీధర్‌రెడ్డి, ముద్దసాని కిరణ్‌రెడ్డి, మొగిళ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సంగెంలో బొడ్రాయి, మారమ్మతల్లి విగ్రహ ప్రతిష్ట

*వలిగొండ, ప్రభాతవార్త :*



మండలంలోని సంగెం గ్రామాల్లో ప్రతిష్టాత్మకంగా ప్రతిష్టించిన నాభిశిల (బిడ్రాయి), మారమతల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని బుధవారం వాస్తు, జ్యోతిష్యనిపుణులు, పురోహితులు ప్రతిష్టాచార్యులు బ్రహ్మశ్రీ ఆకోజు రాము ఆధ్వర్యంలో గ్రామ పాలకుల, భక్తులు, బంధుమిత్రుల గ్రామ ప్రజల సమక్షంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. సాయంత్రం గ్రామ మహిళలు ఆడపడుచులు సాంప్రదాయ దుస్తులు ధరించి రంగురంగుల అలంకరణతో నెత్తిన బోనమెత్తుకుని గ్రామంలోని వీధుల గుండా ఊరేగింపుగా డప్పు చప్పుళ్ళతో శివశక్తులు పూనకాలతో, యువకుల నృత్యాలతో ఉల్లాసంగా, ఉత్సహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా డీసీసీ అధ్యక్షులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ జాతరలో సర్పంచ్ కీసరి రాంరెడ్డి, వైస్ ఎంపీపీ చాతరాజు ఉమాబాలనర్సింహ, పీఏసీఎస్ చైర్మన్ సూరకంటి వెంకట్‌రెడ్డి, వరికుప్పల మల్లేశం, ఉపసర్పంచ్ చింతాకుల వినోద్ నాగరాజు, ఉండాడి సత్యనారాయణ, బీనమోని ముసిలయ్య, వెల్దుర్తి గిరిధరాచారి, దుబ్బ జయమ్మ, కొమిరి వెంకటేశం, మాజీ సర్పంచ్‌లు గర్భాసు బాలయ్య, తాడూరి యాదగిరి, గర్ధాసు మణెమ్మ, గర్ధాసు కమలమ్మ, కాసుల కృష్ణ, జక్కుల వెంకటేశం, బీమగోని సురేష్, గ్రామపెద్దలు, గ్రామ ప్రజలు, భక్తులు, బంధువులు తదతరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలులో అవకతవకలకు పాల్పడే వారిపై చర్యలు తీసుకోవాలి

*నాగారం 31 ప్రభాతవార్త*



ధాన్యం కొనుగోలు విషయంలో అవకతవకలకు పాల్పడే మిల్లర్లపై చర్యలు తీసుకోవాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి కడియం రామచంద్రయ్య అన్నారు. బుధవారం నాగారం మండల పరిధిలోని పస్తాల భవాని రైస్ మిల్లును సందర్శించి ధాన్యం దిగుమతి చేసుకోకుండా రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్న యజమాన్యాన్ని నిలదీశారు. సంఘటన స్థలం నుండి పై అధికారులకు ఫిర్యాదు చేయగా స్పందించిన అధికారులు ధాన్యాన్ని వేరే మిల్లుకు తరలించి దిగుమతి చేయిస్తామని హామీ ఇచ్చారు. ధాన్యం దిగుమతి విషయంలో మిల్లర్లు కొనుగోలు సెంటర్ల నిర్వాహకులు కుమ్మక్కై రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎటువంటి కొర్రీలు లేకుండా ధాన్యం దిగుమతి చేసుకోకపోతే బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ధర్నాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు మండల ప్రధాన కార్యదర్శి దేశగాని నర్సయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంసిపిఐయు రాష్ట్ర ప్లీనరీని విజయవంతం చేయాలి

*జాజిరెడ్డిగూడెం 31 ప్రభాతవార్త*

జూన్ 4న నర్సంపేటలో జరిగే ఎంసిపిఐయు రాష్ట్ర ప్లీనరీని విజయవంతం చేయాలని ఎంసిపిఐయు తుంగతుర్తి డివిజన్ ఇన్‌చార్జి ఈదురు వీరపాపయ్య కోరారు. బుధవారం అర్వపల్లిలో కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో దేశబోయిన సుధీర్, వేముల పెద్ద నర్సయ్య, బుగ్గయ్య, వెంకటేష్, మల్లేష్, శతకోటి కోటేష్, దడిపల్లి వెంకట్, నాని, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్‌షాక్‌కు గురై ఆవు మృతి

*ఆత్మకూర్ఎస్, మే 31, ప్రభాతవార్త:*



మండల కేంద్రంలోని రైతు ఎల్లబోయిన సత్తయ్యకు చెందిన ఆవు బుధవారం మేతకు వెళ్లి విద్యుత్ నియంత్రిక వద్ద షాక్‌కు గురై మృతి చెందినది దీని విలువ సుమారు 50 వేలు ఉంటుందని రైతు తెలిపారు.

## నకిరేకంటి రాములు మృతి పట్ల ఎంపీపీ సంతాపం



*పెన్‌పహాడ్, మే 31, ప్రభాతవార్త:*

మండల పరిధిలోని అన్నారం బ్రిడ్జి గ్రామానికి చెందిన నకిరేకంటి రాములు మంగళవారం అనారోగ్యంతో మృతి చెందగా ఆయన మీతి పట్ల ఎంపీపీ నెమ్మాది బిక్షం సంతాపం తెలిపారు. మృత దేహాన్ని సందర్శించి పూలమాలల వేసి నివాళులర్పించి కుటుంబాన్ని పరామర్శించి ప్రగా సానుబూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రవి, పీఏసీఎస్ చైర్మన్‌లు నాతాల జానకిరాంరెడ్డి, వెన్న సీతారాంరెడ్డి, చెన్ను శ్రీనివాస్‌రెడ్డి, దనియాకుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ పోలేబోయిన యాగన్న ఆశయాలను సాధిద్దాం

**జాజిరెడ్డిగూడెం 31 (ప్రభాతవార్త)**

కామ్రేడ్ పోలేబోయిన యాగన్న ఆశయాలను సాధిద్దామని ఏఐకెఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు వి.కోటేశ్వరరావు అన్నారు. జాజిరెడ్డిగూడెం గ్రామంలో కామ్రేడ్ పోలేబోయిన యాగన్న రెండో వర్ధంతి సందర్భంగా బహిరంగ సభ నిర్వహించారు. పీడిత ప్రజల కోసం ఉన్న ఊరును వదిలి పార్టీ కోసం పూర్తి కాలం పనిచేసి గత రెండు సంవత్సరాల క్రితం కరోనా కాటుతో అమరుడైన కామ్రేడ్ పోలేబోయిన యాగన్న జ్ఞాపకార్థం జాజిరెడ్డిగూడెం గ్రామంలో యాగన్నతో పాటు అమరులైన తాటిపాముల బ్రహ్మచారి, వడకాల సోమన్న, వల్లాల సోమన్న, ఎల్లంల వెంకన్న అమరుల స్థూపావిష్కరణ చేశారు. అనంతరం గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించి గ్రామపంచాయతీ వద్ద డివిజన్ సభ్యులు పోలేబోయిన పెద్ద లింగయ్య అధ్యక్షతన బహిరంగ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు వి.కోటేశ్వరరావు, సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర కమిటీ సభ్యులు మందరి డేవిడ్‌కుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. దేశంలో బిజెపి ప్రభుత్వం నిరంకుశంగా నియంత్రోత్తంగా వ్యవహరిస్తుందని ప్రాస్టిస్ట్ విధానాలకు పాల్పడుతుందని పేర్కొన్నారు. సమాజంలో దోపిడి అసమానతలకు వ్యతిరేకంగా కామ్రేడ్ పోలేబోయిన యాగన్న పోరాటాలు నిర్వహించాడని కుల మత రహిత సమాజం కోసం పోరాటం చేశాడని అన్నారు. యాగన్న సారా వ్యతిరేక ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించడమే కాకుండా పీడిత ప్రజల పక్షాన పోరాటాలు చేశారన్నారు. రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం నిరంకుశ విధానాలు అనుసరిస్తుందని ప్రజా సమస్యలను గాలికి వదిలేసి వారి కుటుంబ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నాడని అన్నారు. నిరుద్యోగ సమస్య విద్యార్థుల సమస్యలు తీవ్రస్థాయిలో ఉన్నాయని రైతాంగాన్ని విస్మరించిందని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు రాష్ట్ర కార్యదర్శి జనార్ధన్, ప్రముఖ అడ్వకేట్ ధర్మార్జున్, జిల్లా కార్యదర్శి గంట నాగన్న, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్, పివైఎల్ జిల్లా కార్యదర్శి సైదులు, పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు పోలేబోయిన కిరణ్, గ్రామ కార్యదర్శి వడకాల బయన్న లింగన్న, పోలేబోయిన మధుకర్, సంపెట కాశయ్య, అలుగుబెల్లి వెంకటరెడ్డి, కంచనపల్లి సైదులు, ఉదయగిరి, సంజీవ్, భరత్, వంశీ తదితరులు పాల్గొన్నారు.



# కార్మికులు పోరాటాలకు సిద్ధం కావాలి

**తిరుమలగిరి 31 (ప్రభాతవార్త)**



కార్మికుల హక్కులు సాధించుకోవడానికి కార్మికులు పోరాటాలకు సిద్ధం కావాలని జీఎంపీఎస్ జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య కోరారు. బుధవారం మండల కేంద్రంలో సిఐటియు ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ కార్మిక చట్టాలను కాలరాస్తున్నారని అన్నారు. అనేక రంగాలలో పనిచేస్తున్న కార్మికులకు కనీస పని భద్రత లేక పనికి తగిన వేతనం లేక శ్రమ దోపిడికి గురవుతున్నారని చెప్పారు. అన్ని రంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పని భద్రత కల్పించి పనికి తగిన వేతనం ఇవ్వాలని కార్మికులందరికి డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇంటి స్థలాలు ఇళ్ల నిర్మించుకోవడానికి పది లక్షల రూపాయలు దళిత బంధు మాదిరి కార్మిక బంధు ప్రవేశపెట్టి కార్మికులకు ఇవ్వాలని కోరారు. కార్మికులందరికి లైఫ్ ఇన్సూరెన్స్, మెడికల్ ఇన్సూరెన్స్, హెల్త్ ఇన్సూరెన్స్‌తో పాటు ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలు కార్మికులకు వర్తించే విధంగా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి పానుగంటి శ్రీను, నెలుగూరి రమేష్, రంగు వెంకన్న, కారుపోతుల మల్లేష్, పత్తెపురం యాదిగిరి, సోమయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయాలి

**తుంగతుర్తి 31 (ప్రభాతవార్త)**

రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో ప్రజలు పార్టీ శ్రేణులు పాల్గొని పండుగ వాతావరణంలో దశాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఈ దశాబ్ది ఉత్సవాలలో ప్రజలను భాగస్వామ్యం చేయాలని పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రాష్ట్రం ఆవిర్భవించి తొమ్మిది సంవత్సరాలు ముగిసి పదో సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా ఘనంగా నిర్వహించుకోవాలని అన్నారు. జూన్ 2వ తేది నుండి 22వ తేది వరకు నిర్వహించే దశాబ్ది ఉత్సవాలలో పాల్గొనాలని అన్నారు. ఈ తొమ్మిదేళ్ల కాలంలో రాష్ట్రంలో కెసిఆర్ నాయకత్వంలో ఏ రాష్ట్రంలో చేపట్టిన విధంగా అనేక సంక్షేమ పథకాలు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిందని అన్నారు. దీంతో రాష్ట్రం న్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని అన్నారు. దళిత బంధు, రైతు బీమా, షాది ముబారక్, ఆసరా పెన్షన్లు, కెసిఆర్ కిట్, 24 గంటల కరెంట్, ఎస్సారెస్పీ కాలువల ద్వారా రెండు పంటలకు సాగునీరు తదితర సంక్షేమ పథకాలు అమలు తీరుతెన్నులను ప్రతి ఒక్కరికి తెలియజేసే విధంగా ఉత్సవాలను పండుగ వాతావరణంలో నిర్వహించుకోవాలని అన్నారు. ఈ తొమ్మిదేళ్ల పాలనలో రాష్ట్రం సాధించిన విజయాలు ప్రగతి అభివృద్ధి ప్రజలకు తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, గ్రంథాలయ కమిటీ చైర్మెన్ గోపగాని రమేష్, గోపగాని శ్రీనివాస్, తడకమల్ల రవికుమార్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# ఇమ్రాన్ ప్రతాప్ గడిని కలిసిన హాఫీజ్

**తిరుమలగిరి 31 (ప్రభాతవార్త)**



మైనార్టీ సమస్యలపై ఏఐసిసి మైనార్టీ విభాగం చైర్మెన్ ఇమ్రాన్ ప్రతాప్ గడిని తుంగతుర్తి నియోజకవర్గ మైనార్టీ విభాగం చైర్మెన్ మహ్మద్ హాఫీజ్ హైదరాబాదు గాంధీ భవన్‌లో బుధవారం కలిసి చర్చించారు. రాష్ట్రంలో మైనార్టీలకు 12 శాతం రిజర్వేషన్ ఇస్తామన్న కెసిఆర్ మాట ఇచ్చి మోసం చేశారని గుర్తు చేశారు. వక్ఫ్ ల్యాండ్ పరిరక్షణ హామీని సిఎం కెసిఆర్ గాలికి వదిలేసారని ఆరోపించారు. రాజకీయంగా బిజెపితో అంటగడుతూ మైనార్టీలను మోసం చేశారని వివరించారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి అందరూ కృషి చేయాలని మైనార్టీ సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ కట్టుబడి ఉందని ఇమ్రాన్ ప్రతాప్ హామీ ఇచ్చారు.

# ఆవిర్భావ దినోత్సవ సన్నాహక సమావేశం

**పెన్‌పహాడ్, మే 31, (ప్రభాతవార్త):**



తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఆవిర్భావ ఉత్సవాల్లో బాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశముల మేరకు నేడు ఉదయం 9 గంటలకు ఎంపీపీ నెమ్మాది బిక్షం అధ్యక్షతన మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు దశాబ్ది ఉత్సవాల సన్నాహక సమావేశం ఏర్పాటు చేయనైనదని ఇంచార్జి ఎంపీడీఓ బాణాల శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ప్రజా ప్రతినిధులు, సర్పంచ్ ఎంపీటీసీ, మండల స్థాయి అదికారులు పంచాయితీ కార్యదర్శులు హాజరై విజయవంతం చెయ్యాలని కోరారు.

# గ్రామాలను అభివృద్ధి చేయడమే బిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యం

**తుంగతుర్తి 31 (ప్రభాతవార్త)**

నియోజకవర్గంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని సంగెం గ్రామ సర్పంచ్ ఏశమల్ల సుశీల సామెల్ అన్నారు. బుధవారం స్థానిక శాసన సభ్యులు డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ సహకారంతో సిడిపి నిధుల నుండి రూ.10 లక్షలతో సంగెం నుండి కొత్త తండా ఫార్మేషన్ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ స్థానిక శాసన సభ్యులు డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ సహకాంతో గ్రామాలన్ని అభివృద్ధిపథంలో పయనిస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి కలకోట్ల ఎలేజర్, బిఆర్ఎస్ మండల పార్టీ ఉపాధ్యక్షులు మల్యాల రాములు, బిఆర్ఎస్ నాయకులు ఏశమల్ల సృజన్‌కుమార్, ఉప సర్పంచ్ జటంగి అనిత లింగయ్య, వార్డు మెంబర్లు ఉప్పుల వెంకట్‌రెడ్డి, ఇరుగు నాగేష్, కాకులారపు మధుసుదన్‌రెడ్డి, కలకోట్ల మల్లేష్, కొణతం నాగిరెడ్డి, గుంజ విజయ్, కాకులారపు రాంరెడ్డి, కాకులారపు వెంకటరెడ్డి, మిడిదొడ్డి రామచంద్రు, వీరబోయిన మల్లయ్య, శేట్ లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక

**తిరుమలగిరి 31 (ప్రభాతవార్త)**



తిరుమలగిరి మండల కేంద్రంలో బిఆర్ఎస్‌కెవి గ్రామపంచాయతీ కార్మికుల నూతన కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా దూపటి బక్కయ్య, ఉపాధ్యక్షులుగా వేముల నాగయ్య, దారావత్ రవీందర్, ప్రధాన కార్యదర్శిగా కొమ్ము లక్ష్మి, కార్యదర్శిగా జనాగం శోభ, కోశాధికారిగా ఏపూరి మహేష్, లకావత్ సుధాకర్, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఎన్నికైన నూతన కమిటీని మున్సిపల్ వైస్ చైర్మెన్ సంకెపల్లి రఘునందన్‌రెడ్డి, బిఆర్ఎస్‌కెవి తుంగతుర్తి నియోజకవర్గ బాధ్యులు గౌడిచర్ల సత్యనారాయణ అభినందించారు.

# అత్యుత్తమ క్రీడా సదుపాయాలతో ప్రోత్సాహం అందిస్తున్నాం

## విద్యార్థులు జాతీయ స్థాయిలో రాణించాలి - విసి

నార్కట్‌పల్లి, మే 31 ప్రభాతవార్త

మహాత్మాగాంధి విశ్వవిద్యాలయంలో విద్యతో పాటు అన్ని రంగాల్లో విద్యార్థులను ప్రోత్సహించడానికి అత్యుత్తమ సదుపాయాలను ఏర్పాటు చేస్తున్నామని విద్యార్థులు వాటిని ఉపయోగించుకుని జాతీయ స్థాయిలో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య గోపాల్ రెడ్డి అన్నారు. నోయిడా ఉత్తర్రప్రదేశ్ వేదికగా జరుగుతున్న ఖేలో ఇండియా విశ్వవిద్యాలయ క్రీడా పోటీలలో వెయిట్ లిఫ్టింగ్ విభాగంలో శ్రీ సాయి వికాస్ డిగ్రీ కళాశాల కోదాడకు చెందిన విద్యార్థి విశ్వవిద్యాలయానికి ప్రాతినిధ్యం వహించిన రామినేని శివ లింగేశ్వర సాయి 73 కిలోల విభాగంలో




260 కిలోలు ఎత్తి అత్యుత్తమ ప్రతిభను కనబరిచి వెండి పతకాన్ని సాధించారు. జాతీయ స్థాయిలో తమ విద్యార్థి ప్రతిభను కనబరిచి పథకం సాధించడం గర్వించదగిన విషయమని ఆయన అన్నారు. ఎంజియు అందిస్తున్న అత్యుత్తమ సదుపాయాలను సద్వినియోగజరుచుకుని జాతీయ స్థాయిలో రాణించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఉపకులపతి గోపాల్ రెడ్డి, రిజిస్ట్రార్ తుమ్మ కృష్ణారావులు విజేత సాయిని మరియు స్పోర్ట్స్ బోర్డ్ డైరెక్టర్ డా॥ఉపేందర్ రెడ్డిల, అసిస్టెంట్ ప్రొఫెసర్ డా॥వై. శ్రీనివాస్‌రెడ్డి, కోచ్ వి.ఎన్. రాజశేఖర్‌లను ప్రశంసించారు.

## ఘనంగా బొడ్రాయి ప్రతిష్ఠా మహోత్సవము



నార్కట్‌పల్లి, మే 31 ప్రభాతవార్త

మండలంలోని మాదవయడవెల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని సూర్యనగర్ గ్రామంలో బొడ్రాయి (నాభిశిల) ప్రతిష్ఠ కార్యక్రమాన్ని అర్చకులు ఉత్తరపల్లి నర్సింహాచార్యులు, మణికంఠాచార్యులు మరియు దేశగురువు సాంబశివారెడ్డి ల ఆర్చకత్వంలో బుధవారం ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కార్యక్రమాలలో నాగార్జున, నవీన్, గటోంటజు రామాచార్యులు, హరివారి, కాశీశ్వరాచారి, గ్రామ ప్రజలు బీరవెల్లి నాగిరెడ్డి, జనార్ధన్ రెడ్డి, శంకర్ రెడ్డి, పెళ్ళ నర్సిరెడ్డి, మహేందర్ రెడ్డి, అచ్చిరెడ్డి, రాజురెడ్డి, యేళ్ళ భూపతిరెడ్డి, వెంకట్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, భాషబోయిన కిరణ్, రామలింగం, శంకర్, గ్రామప్రజలు భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని గ్రామం సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు.

## టెండర్ల ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలి



నార్కట్‌పల్లి, మే 31 ప్రభాతవార్త

నకిరేకల్ నియోజకవర్గంలో ఇటీవలి మంజూరైన నూతన పంచాయితీ భవనాలకు మరియు హెల్త్ సెంటర్ల భవనాలకు త్వరితగతిన టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి పనులు ప్రారంభించాలని , అదే విధంగా పెండింగ్‌లో ఉన్న పనులను కూడా వేగవంతంగా పూర్తి చేయాలని పంచాయితీ రాజ్ అధికారులను బుధవారం నియోజకవర్గ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య ఆయన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆదేశించారు. ఎక్కడా కూడా పనులు పెండింగ్‌లో ఉండకూడదని ఆయన వారితో అన్నారు.

## తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలి



పెద్దవూర, మే 31 ప్రభాతవార్త: తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె. విజయకుమారి అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో అధికారుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు 2వ తేదీ నుండి 23వ తేదీ వరకు జరిగే తెలగాణ దశాబ్ది ఉత్సవాలను 21 రోజులు ఘనంగా నిర్వహించాలని తెలిపారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు అన్ని గ్రామాలల్లో ఘనంగా నిర్వహించాలని తెలిపారు. ఇట్టి సమావేశంలో తహశీల్దార్ సైదులుగౌడ్, మండల వ్యవసాయాధికారి సందీప్‌కుమార్, సిడిపిఒ పద్మావతి, ఇతర మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం



మఠంపల్లి మే 31 ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీ లక్ష్మీ నరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో బుధవారం ప్రత్యే క పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించు కొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మీనర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం



మఠంపల్లి మే 31 ప్రభాతవార్త

క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని సెంట్‌ఆన్స్ పాఠశాల సిస్టర్ రూబి అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని మాన్‌ఫోర్ట్ హైస్కూల్ ఆవరణలో జరుగుతున్న రాష్ట్ర స్థాయి జూనియర్ రగ్బీ పోటీలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రగ్బీ క్రీడలు ప్రతి సంవత్సరం మఠంపల్లి మండలకేంద్రంలో నిర్వహించడం సంతోషదాయకమని, విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలోకూడా రాణించినప్పుడే మానసిక ఉల్లాసానికి దోహదపడుతుందని ఆమె అన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ఈ పోటీలలో 15 జిల్లాలకు చెందిన 250మంది బాల బాలికలు పాల్గొంటారని వారన్నారు. సూర్యాపేట, మెదక్, హైద్రాబాద్, రంగారెడ్డి, మంచిర్యాల, కరీంనగర్, సిద్దిపేట్, ఖమ్మం, మేడ్చల్, నిజామాబాద్, వరంగల్, నల్లగొండ, యాదాద్రి, మహబూబాబాద్ జిల్లాలకు చెందిన క్రీడాకారులు ఇప్పటికే క్రీడలలో పాల్గొనేందుకు వచ్చి ఉన్నారని, మూడు రోజులపాటు జరగనున్న ఈ క్రీడలకు ఈ ప్రాంతంలో మంచి ఆదరణ లభిస్తుందని వారన్నారు.

## అర్చకులకు గౌరవ వేతనం పెంపుదలపై హర్షం

నేరేడుచర్లటౌన్ మే 31 ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ధూప దీప నైవేద్య అర్చకులకు వేతనం పెంపుదలపై తెలంగాణ బ్రాహ్మణ పరిషత్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, దూప దీప నైవేద్య అర్చకసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నంబొట్ల ఫణికుమార్‌శర్మ బుధవారం హర్షం వ్యక్తం చేశారు. హైద్రాబాద్‌లోని గోపనపల్లిలో బ్రాహ్మణ సంక్షేమ సదనం ప్రారంభోత్సవంలోముఖ్యమంత్రి కెసిఆర్ గ్రామీణ ప్రాంతంలో పనిచేస్తున్న దూప దీప నైవేద్య అర్చకుల గౌరవవేతనం రూ. 6వేల ను ండి రూ. 10వేల వరకు ఈ పథకాన్ని మరో 2,690 దేవాలయాలకు ప్రకటించడం, తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ ద్వారా వేదపండితులకు రూ. 2,500ల పింఛన్‌ను రూ. 5వేలకు పెంచుతూ 75 సంవత్సరాల వయసును 65 సంవత్సరాలకు తగ్గింపు పట్ల జూన్ 1న ముఖ్యమంత్రి కెసిఆర్ పేరున అన్ని దేవాలయాలలో ప్రత్యేక అర్చన లు నిర్వహించాలని కోరారు.

## రైతులంతా సబ్సిడిపై జీలుగు విత్తనాలు పొందాలి

మేళ్ళచెరువు మే 31 ప్రభాతవార్త

స్థానిక మండల వ్యవసాయకార్యాలయంలో బుధవారం జరిగిన సమావేశంలో మండల వ్యవసాయాధికారి పెద్ది శ్రీ నివాస్‌గౌడ్ మాట్లాడుతూ స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో జీలుగు విత్తనాలు సిద్ధంగా ఉన్నాయని, రైతులంతా సబ్సిడిపై జీలుగు విత్తనాలు పొందాలని కోరారు. దరఖాస్తుకు పట్టాదార్ పాస్‌పుస్తకం జిరాక్స్, ఆ ధార్ జిరాక్స్ జతపరచాలని, 30కేజీల జీలుగు విత్తనాల బస్తాకు రూ. 842లు చెల్లించాలని తెలిపారు. జూన్ 2నుంచి 22 వరకు 21 రోజులపాటు తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవ కార్యక్రమాలలో ప్రతిరోజు రైతులంతా పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో ప్రజాప్రతినిధులు, రైతుసంఘాల బాధ్యులు, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# కుల వృత్తులకు ఆర్థిక సాయం అందించడం పట్ల హర్షం

నకిరేకల్, మే 31 ప్రభాతవార్త : చేతివృత్తుదారులకు ప్రభుత్వం లక్ష రూపాయలు ఆర్థిక సాయం ప్రకటించిన సందర్భంగా మేదరి కుల సంఘం సభ్యులు స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను కలిసి సన్మానించి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా అధ్యక్షులు నోముల రవి, కోశాధికారి నోముల గణేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ నోముల వెంకన్న, ఉపాధ్యక్షులు నోముల



చంద్రశేఖర్, గౌరవ సలహాదారు జోర్రీగల గంగాశ్రీనివాస్, నల్లగొండ మండలాధ్యక్షులు జోర్రీగల యాదగిరి, చిట్యాల మండలాధ్యక్షుడు జోర్రీగల వెంకన్న ఇతర సంఘం పెద్దలు పాల్గొన్నారు.



# దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

త్రిపురారం,31మే,(ప్రభాతవార్త):

సబ్బండ వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న పలు అభివృద్ధి సంక్షేమ పథకాలను దశదిశలుగా చాటేందుకు జూన్2 నుండి 22 వరకు నిర్వహించే రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని ఎంపిపి అనుముల పాండమ్మ అన్నారు.బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో దశాబ్ది ఉత్సవాల నిర్వహణపై అధికారులకు,ప్రజా ప్రతినిధులకు నిర్వహించిన అవగాహన సమావేశంలో మాట్లాడారు. అనంతరం నిడమనూరు ఏఎంసి చైర్మన్ మర్ల చంద్రారెడ్డి మాట్లాడుతూ నిర్ణీత సమయంలో నిర్దేశిత లక్ష్య సాధనలో ప్రజా ప్రభుత్వ భాగస్వామ్యంతో ఈ కార్యక్రమంలో శాఖలవారిగా నివేదికలను గణాంకాలతో సహ ప్రజల ముందుంచాలన్నారు. అభివృద్ధి,సంక్షేమం సమానంగా కొనసాగిస్తూ ప్రభుత్వం నాడు నేడు జరిగిన కార్యక్రమాలపై పండుగ వాతావరణంలో దశాబ్ది ఉత్సవాలను నిర్వహించుకోవాలని అన్నారు. అంతకుముందు ఎంపిడివో అలివేలు మంగమ్మ మాట్లాడుతూ దశాబ్ది ఉత్సవాల కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో స్థానికప్రజా ప్రతినిధులను, అధికారులను సమన్వయం చేసుకుంటూ మండల స్థాయి అధికారులు , గ్రామ ప్రత్యేక అధికారులు పని చేయాలన్నారు. ఈ సమావేశంలో వైస్



ఎంపిపి అవిరెండ్ల మట్టయ్య తహసీల్దార్ కెస్.ప్రమీల, ఎంపివో దూపాటి భిక్షంరాజు, ఏఈలు గార్లపాటి వెంకట్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, నరేష్, వైద్యాధికారులు డాక్టర్ శంకర్, ప్రియాంక,వ్యవసాయ అధికారిణి పార్వతి చౌహాన్, మండల పశు వైద్యాధికారి డాక్టర్ శశికళ, ఏపిఎం ఏపిఎం అశోక్‌కుమార్, ఏపివో సూర నాయక్,ఐసిడిఎస్ సూపర్వైజర్లు ఫరీదాబేగం, విజయలక్ష్మి, సర్పంచులు అనుముల శ్రీనివాస్‌రెడ్డి, సుశీల్‌నాయక్, రమేష్‌రెడ్డి,చిమట మట్టయ్య, పంచాయితి కార్యదర్శులు కోడిరెక్క రాజేందర్, కంచి రమేష్, ఎస్.కె.జాఫర్,భిక్షపతి,సతీష్‌రెడ్డి, అవినాష్, ఆదాస్, శ్రీనివాస్, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

# సబ్‌జైల్‌లో త్రిబుల్ ఆర్ రైతులను పరామర్శించిన కుంభం అనిల్‌కుమార్ రెడ్డి

భువనగిరి (ప్రభాతవార్త):

త్రిబుల్ ఆర్ రోడ్డులో భూములు కోల్పోతున్న రైతులు మంత్రి జగదీశ్వర్‌రెడ్డి కలిసి తమ సమస్యను విన్నవించుకుంటామని చేసిన ప్రయత్నంలో పోలీసులే అనుచితంగా ప్రవర్తించి రైతులపై పోలీసులు కేసులు నమోదు చేసి జైలుకు పంపడం అత్యంత సోచనీయమని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. సబ్ జైల్‌లో ఉన్న రైతులను కలిసి పరామర్శించారు. రైతులు శాంతియుతంగా ప్రజాస్వామ్యబద్ధంగా వారి హక్కుల కోసం నిరసన తెలిపితే మంత్రి జగదీశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి ఒత్తిడితో రైతులను అరెస్టు చేసి అర్ధరాత్రి జైల్‌లో పెట్టడం దారుణమని అన్నారు. వెంటనే రైతులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. త్రిబుల్ ఆర్ బాధితులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. రైతుల కొరకు ఏమైనా చేస్తా అని ప్రగల్భాలు పలికిన ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి రైతుల ముందుకు వచ్చే ధైర్యం లేక కుంటి సాకులు చెబుతూ కాలయాపన చేస్తూ, రైతుల నోట్లో మట్టి కొడుతున్నాడని విమర్శించారు. ఎమ్మెల్యేకు చిత్తశుద్ధి ఉంటే తక్షణమే స్పందించి,



ముఖ్యమంత్రి దగ్గరకు త్రిబులర్ ఆర్ బాధితులను తీసుకెళ్లి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బిస్కుంట్ల సత్యనారాయణ, కృష్ణ యాదవ్, సలావుద్దీన్, విద్యాసాగర్, ఎంపీపీ రమేష్‌రాజు, సత్తిరెడ్డి, పాశం శివానంద్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాఘునాధపురంలో ఘనంగా ఏకాదశి నగర సంకీర్తన

రాజాపేట, (ప్రభాతవార్త :




రాజాపేట మండలం రఘునాధపురం గ్రామంలో మర్కుక శ్రీబావానంద స్వామి వారి అనుగ్రహంతో పాండురంగ ఆశ్రమం కేంద్రంగా శతకోటి హరే రామ నామ జప యజ్ఞం పురస్కరించుకుని గ్రామ గ్రామానికి జరుగుతున్న ఏకాదశి నగర సంకీర్తనలు భాగంగా రఘునాధపురం భగవత్ సేవా సమాజం ఆధ్వర్యంలో బుధవారం ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించి శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయం నుండి రఘునాధపురం ప్రధాన వీధుల గుండా శివాలయం వరకు శివాలయం నుండి ప్రధాన వీధుల గుండా చిన్న గౌరాయపల్లి ప్రధాన వీధుల గుండా వెంకటేశ్వర స్వామి ఆలయం వరకు అత్యంత వైభవంగా హరే నామ సంకీర్తన చేయడం జరిగింది. భగవత్ భక్తులందరూ అధిక సంఖ్యలో కలిసి అద్భుతంగా హరే రామ నామ నగర సంకీర్తన నిర్వహించి భగవన్నామం ప్రచారం గావించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రఘునాధపురం వెంకటేశ్వర భజన మండలి భక్త బృందం శివరామకృష్ణ, భజన మండలి భక్త బృందం భగవత్ సేవా సమాజం సభ్యులు విలక లక్ష్మీనారాయణ దంపతులు, వల్లకటి బాబురావు, సామల భాస్కర్, కటకం సంతోష్, బిజ్జాల ఈశ్వర్, ఉప్పల రమేష్, దుదుక బాలాజీ, రేగొండ వెంకటేశం, బల్ల వివేక్, కొండ సురేష్, ఆడపు శివ, బొద్దు పాండరి, భక్తులు, మహిళలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రాజాపేటలో ఏకాదశి హరే రామ నామ జప నగర సంకీర్తన

రాజాపేట, (ప్రభాతవార్త :



రాజాపేట మండలం కేంద్రంలో బుధవారం ఏకాదశి విశేషమైన రోజు సందర్భంగా నగర సంకీర్తన కార్యక్రమం నిర్వమించారు. శ్రీ రామకృష్ణ సాయి మందిరం ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణప్రసాద్‌శర్మ మొదటగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేయగా ప్రధాన వీధులగుండా హరే రామ నామ జపంతో నగర సంకీర్తన కొనసాగింది. మర్కుక శ్రీబావానంద స్వామి వారి ఆశీస్సులతో అదరాను శ్రీధరశర్మ పర్యవేక్షణలో రాజాపేట శాఖ అధ్యక్షులు నంగనూరు రాజు ఆధ్వర్యంలో శ్రీరామకృష్ణ సాయి మందిరం నుండి ప్రారంభించి శ్రీసత్యనారాయణ స్వామి వారి ఆలయం, అభయాంజనేయ స్వామి వారి ఆలయంలను దర్శించుకుని కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చలివేదుల వెంకటరామకృష్ణ ప్రసాదశర్మ నంగనూరు రాజు, నాళ్ళ శేఖర్, పెద్ది సంతోష్‌కుమార్, బెజగం శేఖర్, బెజగం శ్రీనివాసులు, నంగనూరు సోమయ్య, ఎక్కలదేవి సోమరాజు, పార్వతి దంపతులు, పబ్బోజు రాధమ్మ, మూటకోదూరు పద్మశ్రీ, ఉప్పల రమేష్ తదితరులున్నారు. అంతకుముందు ఆలయంలోని ప్రతిష్ఠామూర్తులకు ప్రత్యేకలతో అలంకరణ చేశారు. దాత సత్యనారాయణ స్వామి వారి దేవాలయం తరుపున పూలమాలలు అందజేశారు. వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యుత్‌షాక్‌తో మూడు పాడిగేదెలు మృతి

జగ్గుతండా(మిర్యాలగూడ(రెం), మే 31 (ప్రభాతవార్త



విద్యుత్ఘాతానికి గురై పాడి గేదెలు మృతి చెందాయి. మిర్యాలగూడ మండలం త క్కెళ్లపాడ్ గ్రామ పరిధిలోని జగ్గుతండాలోని భూక్యా జామ్లాకు చెందిన మూడు పాడి గేదెలు మూడు రోజుల క్రిత తప్పిపోయాయి. వెతుకున్న క్రమంలో వేములపల్లి మండల శెట్టిపాలెం శివారులో గల భూక్యా బిబిలమ్మ వ్యవసాయ పొలంలో ట్రాన్స్ ర్మర్ సపోర్టు వైరకి విద్యుత్ ప్రవహించి గేదెలు అక్కడికక్కడే మృతి చెందాయి. వాటి విలువ సుమారు లక్షా 40వేలు విలువ చేసే పాడి గేదెలు మృతి చెందడం పట్ల బాధిత రైతుకు నష్టపరిహారం చెల్లించి అదుకోవాలని కోరారు.

# మృతుని అంత్యక్రియలకు ఆర్థిక చేయూత



వలిగొండ (ప్రభాతవార్త):

మండలంలోని గుర్నాత్‌పల్లి గ్రామానికి చెందిన జోగుల రాములు మృతి చెందగా అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం పైళ్ల ఫౌండేషన్ సౌజన్యంతో సమకూర్చిన రూ.5వేలను సర్పంచ్ జివ్వి మంజుల సత్తయ్య అందించారు. ఈ కార్యక్రమంలో తోట శ్రీనివాస్, ఆవుల నర్సింహ, జక్క భవాని, తోట రమేష్, ఐలయ్య, సుదర్శన్, కృష్ణయ్య, ప్రభాకర్, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# దీక్షలో పాల్గొన్న 12 గ్రామాల జేపీసీ నాయకులు




రాజాపేట (ప్రభాతవార్త):

మండలంలోని రఘునాధపురం గ్రామాన్ని మండలం ఏర్పాటుగా ప్రభుత్వం పరిపాలన దిశా పరిసరప్రాంత గ్రామల ప్రజల పరిపాలన సౌలభ్యం మేరకు గెజిట్‌ను విడుదల చేయాలని కోరుతూ బుధవారం 295వ రోజు చుట్టు ఉన్న గ్రామాప్రజల సమక్షంలో మహిళలు, యువకులు, చల్లురిచిన్న పోచయ్య, గంధమల్ల వెంకటేశం, కలకుట్ల కొమురయ్య, బల్ల నరహరి, కటకం నగేష్, కటకం శివ, కటకం ప్రశాంత్, కటకం గణేష్, బల్ల బలరాజు, గణపురం నర్సింహులు, సాధు కిరణ్, లెల్లెపటి సాపిరెడ్డి, సత్యనారాయణ, ఎండి.హుసేన్, బుర్కా ఉప్పలయ్య, లెల్లపాటి నర్సిరెడ్డి, తటి ప్రభాకర్, పాముసత్తయ్య, ఆడెపు శ్రీశైలం కొనసాగుతున్న రిలే నిరాహారదీక్షలు మండల ఏర్పాటే లక్ష్యంగా దీక్షలలో అన్ని గ్రామాల జెఎసి నాయకులు పాల్గొన్నారు.

## ధాన్యం తూకం వేయడం లేదంటూ రైతు ఆత్మహత్యయత్నం

గుండాల ప్రభాతవార్త:

ఆరుగాలం చెమటోడ్చి పండించిన ధాన్యాన్ని అమ్ముకోడానికి కొనుగోలు కేంద్రానికి తీసుకొని వస్తే తూకం వేయడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తూ ఓ రైతు పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యయత్నానికి ప్రయత్నించిన సంఘటన బుధవారం సాయంత్రం మండల కేంద్రంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే మండల కేంద్రానికి చెందిన అన్నేపర్తి ప్రవీణ్ అనే రైతు 5 ఎకరాల భూమిని కౌలు తీసుకుని వ్యవసాయాన్ని సేద్యం చేశారు. అందులో పండిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తెచ్చి రోజులు గడిచిపోతున్న తూకం



వేయడం లేదంటూ రైతు ప్రవీణ్ తహసిల్దార్ కార్యాలయం ఎదుట ఒంటిపై పెట్రోల్ పోసుకునేందుకు ప్రయత్నిస్తుండగా రెవెన్యూ సిబ్బంది గమనించి అడ్డుకున్నారు. ధాన్యం తూకం వేయడం లేదంటూ విన్నపించుకోగా సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ జ్యోతి హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

## బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో మృతురాలి కుటుంబానికి బియ్యం పంపిణీ

తుర్కపల్లి ప్రభాతవార్త:



గంధమల్ల గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన జూపల్లి సత్తమ్మ మరణించగా బీర్ల ఫౌండేషన్ చైర్మన్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బీర్ల ఐలయ్య సహకరంతో 50 కేజీల బియ్యం కుటుంబానికి బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు బొత్తరాములు, గ్రామ అధ్యక్షులు జినకల్ల ఎల్లేష్ యాదవ్, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు సాగ బాలరాజ్, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు జూపల్లి తిరుపతి, ఆలేటి శ్రీశైలం, ఆవుల కృష్ణమూర్తి, ఆలేటి వెంకటేష్, సాగ కిషన్, తుప్పుడు మల్లయ్య, బొత్త రాజు, గడిపే సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

తుర్కపల్లి ప్రభాతవార్త:



కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ భూక్య సుశీల రవీందర్ నాయక్ కోరారు. బుధవారం తుర్కపల్లి మండలం దయ్యం మండ తండా గ్రామపంచాయతీ పరిధిలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎకంటి సమస్యలు న్నవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వం అద్దాలు, కంటి మందులు ఉచితంగా అందజేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాదోత్తు లలిత శ్రీనివాస్, పిహెచ్‌సి డాక్టర్ సుధీర్‌రెడ్డి, సిహెచ్‌ఓ రాజయ్య, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సు

మోత్కూరు ప్రభాతవార్త:

జిల్లా కలెక్టరేట్ ఆదేశానుసారం మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలోని గాంధీనగర్‌లో మోత్కూర్ ఎంఆర్‌ఓ షేక్ అహ్మద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ దాసరి తిరుమలేష్ మాట్లాడుతూ.. జాతి, మత, కుల, లింగ భేద సముదాయము పౌర హక్కుల చట్టాల ద్వారా ఏర్పడిన హక్కుల చట్టం దృష్టిలో అందరూ సమానులేనని, పౌర హక్కులపై ప్రతి ఒక్క పౌరుడు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మోత్కూరు ఎస్‌ఐ ఏమిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, మోత్కూర్ మున్సిపాలిటి 12వ వార్డ్ కౌన్సిలర్ కూరేళ్ల కుమార స్వామి, మోత్కూరు గిర్దావార్ దాసరి శ్రీనివాసు, దళిత యువ రత్న అవార్డు గ్రహీత కూరేళ్ల పరమేష్, సాంఘీక సంక్షేమ శాఖ బాలికల ఎస్సీ హాస్టల్ వార్డెన్ ప్రసన్న, ఎస్సీ, ఎస్టీ, ఉపాధ్యా సంఘ



నాయకులు కూరేళ్ల యాకస్వామి, కూరేళ్ల రవి, గ్రామ పెద్దలు కూరేళ్ల వీరపెద్దులు, కూరేళ్ల రాములు, మెంట నగేష్, కూరేళ్ల రాములు, కూరేళ్ల గంగులు, కూరేళ్ల నరేష్, చెడిపెల్లి ఆదిత్య, రవి, కూరేళ్ల ప్రభు, బందెల శ్రీను, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన బీర్ల ఐలయ్య

రాజాపేట ప్రభాతవార్త:



మండలంలోని బసంతపురం గ్రామ గుండ్లపల్లి భవాని కూతరు అంజలి గణేష్‌ల వివాహానికి బుధవారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఆలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బీర్ల ఐలయ్య హాజరై, నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు రోజులుగా పనిచేయని ఏపీజీవిబి ఆన్‌లైన్ సేవలు

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేటలోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ ఆన్‌లైన్ సేవలు నాలుగు రోజులుగా పనిచేయకపోవడంతో ఖాతాదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. రైతుల మహిళా సంఘాల సభ్యులు వ్యాపారులు ఉద్యోగులు ఇతర బ్యాంకు ఖాతాదారులు తమ లావాదేవీల నిర్వహణకు బ్యాంకు వద్దకు నాలుగు రోజులుగా వస్తూ నిరాశతో వెనుదిరిగిపోతున్నారు. ఈ విషయంపై అధికారులు స్పందించాలని రాజాపేట పాల సొసైటీ చైర్మన్ గాండ్ల నర్సింగరావు తెలిపారు.

## రాజాపేటలో ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవ ర్యాలీ

రాజాపేట ప్రభాతవార్త:



మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో బుధవారం ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. నినాదాలు చేశారు. పొగాకు వాడడం వల్ల కలిగే నష్టాలను, కష్టాలను వైద్యాధికారి భరత్‌కుమార్ వివరిం చారు. పొగాకు వాడి ఆర్థికంగా, ఆరోగ్యంగా నష్టపోవద్దని, ప్రాణాలు పొగొట్టుకోవద్దని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ భరత్‌కుమార్, సూపర్వైజర్ విజయలక్ష్మి, స్టాఫ్ నర్స్ సృజన, ఫార్మాసిస్టు జానకిరామ్, ల్యాబ్ టెక్నీషియన్ శ్రీకాంత్, ఏఎన్ఎంలు, ఆశా వుర్కర్లు పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు కాడెద్దు మృతి

గుండాల ప్రభాతవార్త:



బుధవారం సాయంత్రం పడిన పిడుగుపాటుకు మండలంలోని మరపిడగ గ్రామానికి చెందిన కొండబోయిన మంకయ్య అనే రైతుకు చెందిన కాడేద్దు అక్కడికక్కడే మృతి చెందింది. పిడుగుపాటుకు సమీపంలోనే రైతు మంకయ్య ఉన్నప్పటికీ తృటిలో ప్రాణాపాయం నుంచి బయటపడగలిగాడు. దాని విలువ సుమారు రూ.60వేలు పైచిలుకు ఉంటుంది. బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని ఎంపీపీ తాండ అమరావతి శోబన్, స్థానిక సర్పంచ్ దుంపల శ్రీనివాస్‌లు జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు.

## జీ.లక్ష్మీనరసింహారెడ్డికి ఘనసన్మానం

మోత్కూరు ప్రభాతవార్త:



స్టాండర్ షిటూరియా కరాటే ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో మున్సిపల్ పట్టణ కేంద్రంలో బెల్టు గ్రేడింగ్ టెస్టులు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిధులుగా విచ్చేసినటువంటి యాదాద్రి భువనగిరి జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్‌గా మూడవసారి ఏకగ్రీవంగా ఎన్నిక కాబడిన డాక్టర్ జి.లక్ష్మీనరసింహరెడ్డిని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్టాండర్ షిటూరియో కరాటే క్లబ్ గ్రాండ్ మాస్టర్ పి.బాలరాజు, సీనియర్ కరాటే మాస్టర్ అన్నెపు వెంకట్, సీనియర్ కరాటే విద్యార్థుఉల, బుర్ర సంతు, చొల్లేటి నరేష్, విద్యార్థుల తల్లిదండ్రులు అవిశెట్టి నాగరాజు, పెండెం వెంకటేశ్వర్లు, రామ్‌బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి బియ్యం అందజేత

గుండాల ప్రభాతవార్త:



మండల కేంద్రంలో ఇటీవల మరణించిన దీటి లక్ష్మి నర్సు కుటుంబానికి పడాల శ్రీనివాస్ సహాయంతో వారి కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని స్థానిక బీజేపీ నేతలు అందజేశారు. ఈ కార్యక్రమం నాయకులు పగడాల అంబదాస్, జక్కుల రామచందర్, బొల్లం పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి





## జిల్లా స్థాయి నుండి గ్రామ స్థాయి వరకు అధికారులు సమన్వయంతో కలిసి పనిచేయాలి

**ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ :** జూన్ 2 నుండి జూన్ 22 వరకు జిల్లాలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని ప్రభుత్వం నియమించిన పురపాలన, పట్టణ అభివృద్ధి శాఖ కార్యదర్శి, నోడల్ అధికారి సుదర్శన్‌రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి అధికారులతో ఉత్సవాల నిర్వహణపై ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ టి. వినయ్‌కృష్ణారెడ్డి, ఎస్.పి కె. అపూర్వరావులతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఈ కార్యక్రమంలో ప్రభుత్వ మార్గదర్శకాలకు లోబడి జూన్ 2 నుండి 22 వరకు ప్రతి రోజు మొదటి రోజు నుండి చివరి రోజు వరకు తెలంగాణ రాష్ట్ర ప్రగతిని, జిల్లా ప్రగతిని చాటేలా అన్ని కార్యక్రమాలు ప్రజా ప్రతినిధుల సమన్వయంతో ప్రణాళిక బద్దంగా నిర్వహించి విజయవంతం చేయాలని సూచించారు. శాఖల వారిగా చేపట్టబోయే కార్యక్రమాలపై స్పష్టత ఉండాలని అధికారులందరు బాధ్యతతో జిల్లా స్థాయి నుడి గ్రామ స్థాయి వరకు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ప్రతిశాఖ తెలంగాణ రాష్ట్ర అవతరణ తరువాత సాధించిన జిల్లా, రాష్ట్ర స్థాయిలో విజయాలను, ప్రగతిని గతంతో పోల్చుతూ నాడు నేడు పేరిట ఫ్లెక్సీలు ఏర్పాటు, కరపత్రాలు ప్రచురించి పంపిణీ చేయాలని అన్నారు. ఈ సందర్భంగా వివిధ శాఖల్లో ఉత్తమ ఉద్యోగులకు సన్మానం చేయాలని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ టి. వినయ్‌కృష్ణారెడ్డి మాట్లాడుతూ జిల్లా స్థాయి నుండి గ్రామ స్థాయి వరకు ఆయా రోజుల్లో నిర్వహించే కార్యక్రమాల సంబంధిత శాఖలు మైక్రో ప్రణాళిక సన్నద్దంగా ఉన్నట్లు తెలిపారు. తెలంతాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలో భాగంగా జూన్ 2న జాతీయ పతాకావిష్కరణ, అమరుల స్థూపం వద్ద నివాళులు, రాష్ట్ర శాసన మండలి చైర్మన్ సందేశం, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. జూన్ 3న తెలంగాణ రైతు దినోత్సం కార్యక్రమంలో రైతు వేదికలో క్లస్టర్ పరిధిలో రైతుల సమావేవం రైతు వేదికలను పూల దండలు మామిడి తోరణాలతో అలంకరణ లైటింగ్‌తో ముస్తాబు చేయాలని అలాగే వ్యవసాయం రంగంలో సాధించిన ప్రగతి, రైతు బంధు, బీమా, ఉచిత విద్యుత్, పలు పథకాల విశిష్టత తెలియచేసే విధంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని రైతులందరికీ సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేయాలని అన్నారు. అలాగే 4న జిల్లా స్థాయి సురక్ష దినోత్సవం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శాంతి భద్రతల పరిరక్షణకు చేస్తున్న కృషి, స్నేహ పూర్వక విధానాన్ని ఘనంగా వివరించాలని అన్నారు. పోలీస్ శాఖలో జరిగిన సంస్కరణలను, వాటి విశిష్టతలను సభల ద్వారా కరపత్రాల ద్వారా ప్రజలకు తెలియచేయాలని అన్నారు. 5న తెలంగాణ విద్యుత్ విజయోత్సవాలు జిల్లా, నియోజకవర్గ స్థాయిలో ఘనంగా నిర్వహించాలని ఉచిత విద్యుత్, అన్ని సబ్ స్టేషన్స్ విద్యుత్ దీపాలతో అలంకరించాలని తెలిపారు. జూన్ 6న తెలంగాణ పారిశ్రామిక ప్రగతి ఉత్సవంలో పారిశ్రామిక రంగంలో సాధించిన ప్రగతి టి.యస్.ఐ పాస్ ద్వారా పరిశ్రమల స్థాపన తదితర అంశాలపై సాధించిన ప్రగతి ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని అన్నారు. జూన్ 7న సాగునీటి దినోత్సవంలో సాగునీటి రంగంలో సాధించిన ప్రగతి ప్రతి నియోజకవర్గంలో వెయ్యి మందితో సబలు ఏర్పాటు రైతులు, ప్రజా ప్రతినిధులు, ఇరిగేషన్ అధికారులు పాల్గొనాలని అన్నారు. జూన్ 8న ఊరూరా చెరువుల పండుగలో గ్రామ పంచాయితీలు, నీటి పారుదల శాఖ ఆధ్వర్యంలో పెద్ద చెరువుల వద్ద చెరువుల పండుగ ఘనంగా నిర్వహించాలని అలాగే డప్పులు బోనాలు, బతుకమ్మ మత్స్యకారుల వలల ఊరేగింపుగా కొనసాగాలని కట్టమైసమ్మ పూజలు, నీటి పూజలు చేపట్టాలని అలాగే సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. జూన్ 9న తెలంగాణ సంక్షేమ సంబురాలు నియోజకవర్గస్థాయిలో ఆసరా ఫించన్లు, కల్యాణ లక్ష్మి, లబ్దిదారులతో వెయ్యి మందికి తగ్గకుండా సభలు నిర్వహించాలని అలాగే లబ్దిదారులతో మాట్లాడించాలని ఆసరా పించన్లు,ప్రగతి పై ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని అన్నారు. జూన్ 10 తెలంగాణ సుపరిపాలన దినోత్సవం సందర్భంగా అన్ని జిల్లా కేంద్రంలో సమావేశాలు ఏర్పాటు చేసి ప్రభుత్వం ద్వారా ప్రజలకు కలిగే మేలును ప్రస్తావించాలని అన్నారు. అలాగే జూన్ 11న తెలంగాణ సాహిత్య దినోత్సవాన్ని జిల్లా స్థాయిలో కవి సమ్మేళనాలు ఏర్పాటు చేసి కవులు, సాహితీ అభిమానులు అలాగే ప్రజా ప్రతినిధులు పాల్గొనేలా చూడాలని అన్నారు. జూన్ 12న తెలంగాణ రన్ ఉదయం 6గంటలకు యువకులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, కార్యక్రమంలో పాల్గొనేలా కార్యక్రమం నిర్వహించాలని పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో చేపట్టాలని అన్నారు. జూన్ 13న మహిళ సంక్షేమ దినోత్సవం అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో నిర్వహించాలని ప్రభుత్వం తీసుకుంటున్న కార్యక్రమాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై సమావేశంలో వివరించాలని అన్నారు. జూన్ 14 తెలంతాణ వైద్య ఆరోగ్య దినోత్సవాన్ని ఘనంగ నిర్వహించాలని నియోజకవర్గ స్థాయిలో కేసిఆర్ కిట్స్, న్యూట్రిషన్ కిట్స్, కంటి వెలుగు, సాధించిన ప్రగతిపై కార్యక్రమం ఉండాలని అలాగే వైద్య సిబ్బందితో అలాగే సభలు నిర్వహించాలని అన్నారు. జూన్ 15న తెలంగాణ పల్లె ప్రగతి దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ, పల్లె ప్రగతి సాధించిన విజయాలు, గ్రామానికి వచ్చిన నిధులు, తదితర అంశాలపై ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని అన్నారు. అలాగే తెలంగాణ పట్టణ ప్రగతి దినోత్సవం సందర్భంగా పట్టణ ప్రగతి ద్వారా అందిన నిధులు వివిధ సంక్షేమ పథకాల ద్వారా లబ్ది తదితర అంశాలపై ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని అన్నారు. జూన్ 17 తెలంగాణ గిరిజనోత్సవం సందర్భంగా తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు, గిరిజన సంక్షేమ కోసం తీసుకుంటున్న చర్యలు వివిధ అభివృద్ధి అంశాలపై ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని అన్నారు. అలాగే జూన్ 18న తెలంగాణ మంచినీటి పండుగ సందర్భంగా మిషన్‌భగీరథ ఇంటింటికి నల్లాలు అలాగేగ్రామంలో మహిళలతో సభలు నిర్వహించాలని సూచించారు. జూన్ 19న తెలంగాణ హరితోత్సవం సందర్భంగా గ్రామాల్లో, పట్టణాల్లో పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని చేస్తున్న కృషిని వివరించాలని అన్నారు. జూన్ 20న తెలంగాణ విద్యా దినోత్సవం సందర్భంగా విద్యాభివృద్ధికి చేస్తున్న కృషి వివరించాలని తెలిపారు. జూన్ 21న తెలంగాణ అధ్యాత్మిక దినోత్సవం సందర్భంగా దేవాలయాలు, మసీదులు, చర్చిలలో ప్రత్యేక పూజలు నిర్వహించాలని ప్రత్యేక భక్తి సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. అలాగే జూన్ 22న అమరుల సంస్మరణ సందర్భంగా జిపిలలో 11 గంటలకు సమావేశం కావాలని అలాగే అమరుల శ్రద్ధాంజలి గటించాలని అన్ని నియోజకవర్గాలలో కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. ఈ సందర్భంగా ఆయా శాఖల అధికారులు నిర్వహణ ఏర్పాట్లను వివరించారు. ఈ సమావేశంలో అధనపు కలెక్టర్ ఖుష్బూగుప్తా, భాస్కర్‌రావు, డిఎఫ్ఓ రాంబాబు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని గ్రామగ్రామాన పండుగ వాతావరణంలో జరపాలి

## ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేసి రైతులకు డబ్బులు చెల్లించాలి

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి




**భువనగిరి, ప్రభాతవార్త :** జూన్ 2న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించిన ప్రకారం మొదటి రోజు జెండా ఆవిష్కరణ చేసి 21 రోజుల పాటు పండుగ వాతావరణంలో ఆవిర్భావ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. జిల్లా పరిషత్ చైర్మన్ సందీప్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన జడ్పీ సర్వసభ్య సమావేశానికి ఆమె ముఖ్యఅతిధిగా హాజరై ప్రసంగించారు. ఏ డిపార్ట్మెంట్ ఏ కార్యక్రమాలు నిర్వహించాలో నిర్ణయించామని ఆ విధంగా ఆ డిపార్టుమెంట్ అధికారులు ఘనంగా నిర్వహించి ప్రతి ఒక్కరూ పాల్గొనే విధంగా చూడాలని అన్నారు. ఐకేపీ సెంటర్ల వద్ద మార్కెట్ యార్డుల్లో ఉన్న ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేసి మిల్లులకు తరలించాలని తడిసిన ధాన్యాన్ని కూడా మిల్లర్లు కొనుగోలు చేసి మద్దతు ధర కట్టించాలని అన్నారు. ఎటువంటి విమర్శలు, ఫిర్యాదులు లేకుండా అదికారులు చూడాలని రైతులకు ఏ మాత్రం నష్టం జరగకూడదని అన్నారు. వర్షాలు ముందస్తుగా కురుస్తున్న నేపథ్యంలో ధాన్యాన్ని ఎత్తకనట్లయితే రైతన్న తెలంగాణ నష్టపోయే ప్రమాదం ఉందని అన్నారు. విద్యా సంవత్సరం కూడా ప్రారంభమైపోతున్న నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో సంక్షేమ హాస్టల్‌లో విద్యార్థులు సంఖ్య పెరిగే విధంగా సంబంధిత శాఖ అధికారులు ఉపాధ్యాయులు చూడాలని అన్నారు. మిషన్ భగీరథ నీటి సరఫరాను సక్రమంగా సరఫరా ఏ విధంగా డిపార్టుమెంట్ అధికారులు చూడాలని ఆదేశించారు. 10 డిపార్టుమెంట్‌లపై కలెక్టర్ అధికారులకు దిశ దశ నిర్దేశించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ దీపక్ థివారీ, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి సీ.హెచ్.కృష్ణారెడ్డి, ఉప ముఖ్య కార్యనిర్వహనాధికారి బి.శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ జడ్పీటీసీ మాజీ ఎమ్మెల్యే డా.నగేష్, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.





# నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు ఎస్.పి. కె. అపూర్వరావు

## నకిలీ విత్తనాలు విక్రయిస్తున్న నిందితులను అరెస్టు చేసిన నల్లగొండ జిల్లా పోలీసు

### వీరి వద్ద నుండి 8 క్వింటాల 45 కిలోల ముడి పత్తి విత్తనాలు, 444 ప్యాకెట్లు (2క్వింటాలు) మొత్తం 10 క్వింటాల 45 కిలోల, (దాదాపు 10లక్షల విలువ)





**ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ :** బుధవారం నాడు ఉదయం 3 గంటల సమయంలో మునుగోడు యస్.ఐ సతీష్‌రెడ్డి, మరియు సిబ్బంది పెట్రోలింగ్ చేస్తున్న క్రమంలో మునుగోడు బస్‌స్టాండ్ వద్ద అనుమానస్పదంగా ఇద్దరు వ్యక్తులు కనపడగా వారి వద్దకు వెళ్ళి తనికి చేయగా వారి వద్ద ఎటువంటి ఆధారాలు లేకుండా పత్తి విత్తనాల ప్యాకెట్లు కలిగి ఉన్నారు. వెంటనే వ్యవసాయ అధికారులను పిలిపించి చెక్ చేయగా వారి నకిలీ విత్తనాలు అని తెలుపగా వీరిని అదుపులోకి తీసుకొని విచారించగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి చెదిన కర్నాటి మధుసూదన్‌రెడ్డి తండ్రి బాల్‌రెడ్డి గురిజాల వీరబాబు తండ్రి, యేసుప్రసాద్‌రావు వీరు గత కొంత కాలంగా నంద్యాల పరిసర ప్రాంతాలలో రైతుల వద్ద నుండి తక్కువ ధరకు పత్తి విత్తనాలు కొని గుంటూర్‌కు తరలించి అక్కడ హరికృష్ణరెడ్డికి చెందిన పాత మిల్లు నందు వీరబాబుతో కలిసి ప్రాసెస్ చేసి తమ వద్ద ఉన్నటువంటి గుర్తింపు లేని మేఘనా మరియు ఆరుణోదయ పేరుతో పది ప్యాకెట్లలో ప్యాక్ చేసి గుంటూరు నుండి మునగోడుకు తీసుకొని వచ్చి ఇక్కడ రైతులకు మరియు డీలర్‌లకు చూపించి అమ్మటానికి రాగా పట్టుబడి చేయటం జరిగింది. తర్వాత వీరు చెప్పిన వివరాల మేరకు హరికృష్ణ రెడ్డి కి చెందిన పాత మిల్లు నుండి మిగిలిన విత్తనాలు స్వాదీనము చేసుకొని నిందితులను రిమాండుకు పంపనైనది.

నిందితులు వివరాలు

1. కర్నాటి మధుసూదన్‌రెడ్డి, తండ్రి బాల్‌రెడ్డి, వయస్సు 50, వృత్తి: వ్యవసాయం, గ్రామం డబ్యూగోవిందిన్న, తాలూకా: ఆళ్ళగడ్డ, జిల్లా నంద్యాల.
2. గురిజాల వీర బాబు, తండ్రి: యేసు ప్రసాద్‌రావు, వయస్సు: 40సం., వృత్తి: వ్యవసాయం, గ్రామం: గండెపల్లి, మండలం: తాళ్లూరు, జిల్లా తూర్పుగోదావరి గతంలో కర్నాటి మధుసూదన్‌రెడ్డి పై నకిలీ విత్తనాలు అమ్ముతూ పట్టుబడి రెండు సార్లు పి.డి యాక్ట్ నమోదు చేసి జైలుకి వెళ్ళి రావడం జరిగింది.

ఈ కేసులో నింధితులను పట్టుకున్న నల్లగొండ డియస్‌పి ఆధ్వర్యంలో చండూర్ సిఐ అశోక్ రెడ్డి, మునుగోడు ఎస్ఐ సతీష్‌రెడ్డి, కట్టంగూర్ ఎస్ఐ విజయ్ సిబ్బంది నాగరాజు, రామ నరసింహ, యస్.పి. అభినందించారు.